## బోనమెత్తిన జడ్పీ చైర్ పర్సన్



ములుగు, జూన్ 29 (తీన్మార్ న్యూస్):

ములుగు మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో ములుగు జడ్పి చైర్పర్సన్ బీరన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని మహిళలతో కలిసి బోనం ఎత్తుకొని ఎత్తుకొని వచ్చి బీరన్న దేవాలయంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గొర్రె సమ్మయ్య, సానికొమ్ము రాజ్యలక్ష్మి-రమేష్ రెడ్డి, ఆరెందుల రాధికా-కుమార్, పూజారి సుజాత-శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ చిక్కుల రాములు, సీనియర్ నాయకులు వేముల బిక్షపతి, మండల బీసీ సెల్ అధ్యక్షులు మామిడి అశోక్, మాజీ ఎంపీపి డోలి రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉయ్యాల రాజయ్య, వార్డు నెంబర్లు యారా వనిత-కుమారస్వామి, తోట రాజేందర్, యార చేరాలు, కాంతల లింగారెడ్డి, కురుమ కుల పెద్దలు యార కొమరయ్య యార రాజకోమారయ్య, సీనియర్ నాయకులు కుమారస్వామి తోట రాజేందర్ ఇండ్ల రాజయ్య రాస రాజమౌళి యశ్వంత్ సురేష్ రెడ్డి మహేందర్, రాజు గ్రామ పెద్దలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి జాతీయ రహదారిపై భారీగా నల్లబెల్లం పట్టిక పట్టివేత

- రెండు వాహనాలు స్వాధీనం, నలుగురి అరెస్ట్




దేవరకొండ, జూన్ 29(తీన్మార్ న్యూస్):

దేవరకొండ నియోజకవర్గం, కొండమల్లేపల్లి మండలంలోని షేరుపల్లి స్టేజి సమీపంలో హైదరాబాద్ నాగార్జునసాగర్ జాతీయ రహదారిపై భారీగా నల్ల బెల్లం పట్టిక పట్టివేత, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు కార్లు అనుమానాస్పద రీతిలో ప్రయాణిస్తుండటంతో వాటిని ఆపి తనిఖీ చేయగా అందులో 15 క్వింటాళ్ల నల్ల బెల్లం 160 కిలోల పట్టిక పట్టుబడింది. పట్టుబడిన నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న బెల్లాన్ని మరియు రెండు కార్లను దేవరకొండ ఎక్సైజ్ స్టేషన్‌కు తరలిస్తున్నట్టు దేవరకొండ ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## నేడు ఆత్మకూరు బండి సంజయ్ రాక



మక్తల్, జూన్ 29(తీన్మార్ న్యూస్):

మక్తల్ నియోజకవర్గం, వనపర్తి జిల్లాకు మహాజన్ సంపర్క్ అభిమానులు భాగంగా గురువారం సాయంత్రం ఆత్మకూరులో నిర్వహించనున్న బహిరంగ సభకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ హాజరు కారున్నారని రాష్ట్ర వర్గ సభ్యుడు జలంధర్ రెడ్డి తెలిపారు సభ నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాల నుంచి జన సమీకరణకు వాహనాలను సమకూరుస్తున్నారు. ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాలని దాసర్ దొడ్డి బిజెపి కార్యకర్తలు బయలుదేరారు.

## ఆత్మకూర్ బహిరంగ సభకు బయలుదేరిన కర్ని గ్రామ బిజెపి నాయకులు



మక్తల్, జూన్ 29(తీన్మార్ న్యూస్):

మక్తల్ నియోజకవర్గం, వనపర్తి జిల్లాకు మహాజన్ సంపర్క్ అభిమానులు భాగంగా గురువారం సాయంత్రం ఆత్మకూరులో నిర్వహించనున్న బహిరంగ సభకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ హాజరు కారున్నారని రాష్ట్ర వర్గ సభ్యుడు జలంధర్ రెడ్డి తెలిపారు సభ నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. మక్తల్ మండలం కర్ని గ్రామం బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను నెరవేర్చని ప్రభుత్వం





- అభివృద్ధి అడిగితే దత్తత పేరుతో మోసం చేస్తున్న ఎమ్మెల్యే
- టిపిసిసి ప్రధాన కార్యదర్శి బిర్లా ఐలయ్య

గుండాల, జూన్ 29(తీన్మార్ న్యూస్):

యాదాద్రి భువనగిరి జిల్లా, గుండాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జి బీర్ల అయిలయ్య పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుటుంబాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల గొర్రెలు మేకలు చనిపోయిన కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం చేసి ధైర్యం చెప్పారు. అనంతరం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు పర్యాయాలుగా బిఆర్ఎస్ పార్టీకి అధికారం ఇస్తే ఆలేరు నియోజకవర్గాన్ని ఏలాంటి అభివృద్ధి చేయలేదని గ్రామాల్లో ప్రజలు అభివృద్ధి గురించి అడిగితే దత్తత తీసుకుంటాను హామీ ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని, కష్టపడి పండించిన పంటను సరైన సమయంలో కొనుగోలు చేయకపోగా పంటను అమ్ముకున్న తరువాత నెల రోజులు గడిచిన రైతుల ఖాతాలలో డబ్బులు జమ కాక ఇబ్బందుల పాలవుతున్నారు. లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి కేసిఆర్ నేటికి రుణమాఫీ చేయకుండా రైతులను మభ్యపెడుతున్నారని, దశాబ్ది ఉత్సవాల పేరుతో మరోసారి మోసం చేస్తున్నారని అసెంబ్లీ సాక్షిగా డబుల్ బెడ్ రూమ్ పేదలకు నిర్మించి ఇస్తానని చెప్పి ఇల్లు లేని ప్రజలను మభ్యపెడుతున్నారని అభివృద్ధి గురించి అడిగితే దత్తత తీసుకుంటామని ప్రజలను మోసం చేస్తున్నారని రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని నాలుగు నెలలు తెలంగాణ ప్రజలు ఓపికతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఏలూరి రాంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లింగాల భిక్షం, ఎంపిటిసి కోర్న నరేష్, అనిత రవికుమార్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు





పెబ్బేరు, జూన్ 29(తీన్మార్ న్యూస్):

బక్రీద్ పర్వదిన వేడుకలు పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ఘనంగా జరిగాయి. పెబ్బేరు మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో గురువారం బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని జామే మజీద్ నుంచి ర్యాలీగా బయలుదేరి మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న ఈద్గాలో ఈద్-ఉల్- అజ్ హ ప్రార్థనలు చేశారు. మత గురువు ఇబ్రహీం సందేశం ఇస్తూ మనిషి జీవితంలో ఏ త్యాగానికైనా సిద్ధపడి ఉండలనే సందేశాన్ని బక్రీద్ పండుగ తెలియజేస్తుందన్నారు. హజరత్ ఇబ్రహీం అలై సలాం అల్లాపై ఉంచిన విశ్వాసానికి సూచికగా పొట్టేళ్లను ఖుర్బానీ గా ఇస్తారని అన్నారు. అనంతరం జామ మజీద్ పక్కన ఉన్న స్మశాన వాటికకు వెళ్లి మృతి చెందిన కుటుంబ సభ్యులకు నివాళులర్పించారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీల నాయకులు పాల్గొని ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు కలసి ఆలింగనం చేసుకొని ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

## భూశెట్టి హరిబాబు మృతి బాధాకరం

- కుటుంబ సభ్యులకు అండగా ఉంటా
- 50వేల ఆర్థిక సహాయం అందజేత
- దేవరకొండ శాసన సభ్యులు,నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ, జూన్ 29(తీన్మార్ న్యూస్):

చింతపల్లి మండలం, నసర్లపల్లి గ్రామానికి చెందిన భూశెట్టి హరిబాబు అకాల మృతి బాధాకరమని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం నసర్లపల్లి గ్రామంలో భూశెట్టి హరిబాబు మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 50,000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారిలో మనో ధైర్యాన్ని నింపి బూశెట్టి హరిబాబు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. పార్టీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటా అని ఆయన తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, పొదిళ్ళ శ్రీను, సర్పంచ్ పుల్రెడ్డి సుమతి రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీను, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి పరమేష్, పుల్రెడ్డి మణికాంత్ రెడ్డి, ఆకుల కిరణ్ కుమార్, భీమయ్య, మధు,కుమార్, విష్ణు, శ్రీకాంత్, సిరసనగండ్ల శ్రీను, వెంకటయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తుపాకీ శుభ్రం చేస్తుండగా మిస్‌ఫైర్

- మింట్ కాంపౌండ్ కానిస్టేబుల్ రామయ్య మృతి

హైదరాబాద్,జూన్ 29(తీన్మార్ న్యూస్) :

హైదరాబాద్‌లోని మింట్ కాంపౌండ్‌లో విషాదం చోటుచేసుకున్నది. తుపాకీ శుభ్రం చేస్తుండగా మిస్‌ఫైర్ కావడంతో కానిస్టేబుల్ రామయ్య మృతి చెందారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ రామయ్య (46).. మింట్ కాంపౌండ్‌లోని ప్రింటింగ్ ప్రెస్‌లో సెక్యూరిటీ విధులు నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం తుపాకీని శుభ్రం చేస్తుండగా ఫైర్ అయిందని, దీంతో తీవ్రంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. వెంటనే నాంపల్లి కేర్ ఆస్పత్రికి తరలించామని, అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రామయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న క్లూస్ టీమ్ అధికారులు.. ఆ ప్రాంతాన్ని పరిశీస్తున్నారు.

# తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన సాయి చంద్ హఠాన్మరణం





- తెలంగాణా ప్రజా ఉద్యమ గొంతుక మూగబోయింది
- తన తనయుడేదని కన్నీరు పెట్టిన పాటమ్మ
- ఆత్మకూరులో అలుముకున్న విషాదఛాయలు

దేవరకద్ర ప్రతినిధి, జూన్ 29(తీన్మార్ న్యూస్) :

రాతి బొమ్మలోన కొలువైన శివుడా...రక్తబంధం విలువ నీకు తెలవదురా... అంటూ తెలంగాణ ఉద్యమంలో అసువులుబాసిన అమరవీరులను స్మరిస్తూ..కన్నీళ్లు తెప్పించిన కవి,గాయకులు సాయి చంద్ గొంతు మూగబోయింది. ఉమ్మడి పాలమూరు వలస బతుకలపై పలు వేదికల మీద పాటలు పాడి కరువు గోసను ప్రపంచా నికి చాటిన ఒకప్పటి కరువు నేల గాయకులు,నేటి తెలంగాణ ఉద్యమ గొంతుకా ఆగిపోయింది. పాలమూరు జిల్లా మేదావులు, కవులు, కళాకారులు రచయితలు, విప్లవ శ్రేణులతో అతనికి ఉన్న అనుబంధం మరవలేనిది. అరుణోదయ మండలి కానూరి, రామారావును కీర్తిస్తూ పాడిన పాటలు ఇంకా మా స్మృతి పథంలో మెదలాడుచున్నాయి. ఎక్కడో పాఠశాల గదినుంచి పాట మొదలెట్టి ప్రపంచ ఎల్లలు దాటించిన ప్రతిభవంతులు సాయి చంద్. ఎప్పుడు ముఖంపై చిరునవ్వు..అన్నా అని పలకరించే ఉద్యమ గొంతు శాశ్వతంగా ఇక సెలవంటూ కన్నీటి సంద్రం చేసి తన పాట, మాట, జ్ఞాపకాలు పదిలమని చెప్పి వెళ్లి పోయింది. కానీ, తన తనయుడేదని పాటమ్మ కన్నీరు పెడుతుంది. పలు వేదికలపై తన బిడ్డ గొంతు ఎక్కడని వెతుక్కుంటోంది. చిన్నప్పటి నుంచి అక్షరాలు నేర్చుకుంటానే మరో వైపు పాటను పెదవులపై నర్తింపచేశాడు సాయి చంద్.

**అమరులు సాయిచంద్ నేపద్య చరిత్ర...**

సాయి చంద్ వనపర్తి జిల్లా ఆత్మకూరు లో 1984లో జన్మించారు. ఆయన పుట్టుక సమయంలో అమరచింత, ఆత్మకూరు లో పీడీఎస్, డీఎస్ఓ విద్యార్థి సంఘాలు పని చేస్తున్నాయి. బడికి వెళ్లే వయస్సు లో విప్లవ భావాలు,పాటలు ఆ ప్రాంతాన్ని పెనవేసుకున్నాయి. నిరు పేద దళిత కుటుంబ లో పుట్టిన సాయి చంద్ కు ఆర్థిక అసమానతలపై సంపూర్ణ అవగాహన ఉంది. చిన్నప్పటి నుంచి తన జీవితం పాటతో ముడివేసుకుంది. ఆత్మకూరు లో విద్య ను పూర్తి చేసుకుని ఉన్నత విద్య కోసం హైదరాబాద్ లో అడుగు పెట్టాడు.

**ప్రజా సంఘాలతో సాయిచంద్ అనుబంధం....**

రాష్ట్ర రాజదాని నగరంలో ఉన్నత విద్యనభ్యసిస్తూ ,మరో వైపు పాటలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చున్నారు. ఆదశలోనే అరుణోదయ సాంస్కృతక కార్యక్రమాల్లో పాల్గొనే వారు.అంతే కాకుండా అంబేద్కర్, పూలే,సావిత్రి బాయి,సాహుమారాజ్ ,పెరియార్ రామస్వామి ల వర్ధంతి, జయంతి ల వేడుకల్లో పాల్గొని అనతి కాలంలో గొప్ప గాయకునిగా గుర్తింపు తెచ్చుకున్నారు. పలు సామాజిక కార్యక్రమాల్లో ఆయన పాట వేదికపై మోగేది.తన పాట, ఆటతో దళిత బహుజన లను చైతన్య పరిచే వారు. అప్పుడు విప్లవ పాటల కన్నా సామాజికంగా చైతన్య పరిచే పాటలు అమరులు సాయిచంద్ పాడే వారు. ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాటు పాటల పోటీలో పాల్గొని గొప్ప గాయకుని గా చదరని ముద్ర వేసుకున్నారు.

**తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన సాయి చంద్..**

ఉవ్వేత్తున ఎగిసి పడుతున్న మల్లీ దశ తెలంగాణ ఉద్యమం లో సాయి చంద్ కీలక భూమిక పోషించారు. ఒకవైపు ఉద్యమ కారుడిగా, మరో వై పు సాంస్కృతిక సైనికునిగా పని చేసి అందరి దృష్టిని తన వైపు మళ్లించుకున్నారు. గద్దర్, గొరేటి వెంకన్న, గూడా అంజయ్య, అందేశ్రీ, జయరాజు లాంటి మేటి కవులు రాసిన తెలంగాణ ఉద్యమ గీతాలను తన భుజంపై వేసుకొని ప్రచార సాంస్కృతిక సైనికునిగా తెలంగాణ లో తిరుగుతూ పాటలు పాడి ప్రజలను రాష్ట్ర ఏర్పాటు పోరాటంలో మమేకం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు వెన్ను చూపకుండా పని చేశారు. ప్రధానంగా సాయిచంద్ బీఆర్ఎస్ పార్టీ లో పని చేస్తూ తన పాటలతో ఆకట్టుకున్నారు. ముఖ్యమంత్రి బహిరంగ లో సాయి చంద్ పాట తర్వాతే కేసీఆర్ ప్రసంగం సాగేది. గాయకునిగానే కాకుండా బీఆర్ఎస్ నాయకులు అంచెలంచెలుగా ఎదిగారు. తెలంగాణ లో జరిగిన ప్రతి బీఆర్ ఎస్ సభలో సాయిచంద్ పాట, మాట లేని సభ లేదు. సాయిచంద్ పేరు తెలియని నాయకులు లేరు. కోట్లాది ప్రజల నాలుకలపై సాయి చంద్ పాట నర్తిస్తుంది.

**రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చంద్.....**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా సాయి చంద్ ను నియమించారు. తెలంగాణ ఉద్యమం లో ముఖ్య పాత్ర పోషించిన సాయిచంద్ కు బీఆర్ఎస్ సమూనత స్థానం కల్పించింది.అయితే, తాను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాలను తన మాట,పాట ద్వారా ప్రజల్లోకి తీసుకపోయారు.ఇంకా ఎంతో ఉజ్వల రాజకీయ భవిష్యత్తు ఉన్న సాయి చంద్ అర్థాంతరంగా తనువు చాలించడం బీఆర్ ఎస్ పార్టీ కి తీరని లోటు. అతని మరణంతో ప్రతి హృదయం కన్నీటి బారంతో నిండిపోయింది. అతి చిన్న వయస్సులో గుండె పోటు తో మృత్యువు కబలించింది. తాను పుట్టి పెరిగిన ఆత్మకూరు లో సాయి చంద్ మరణ వార్త అందరిలో విషాదం నింపింది. అతని మాట్లాడిన, కలసి తిరిగి న జ్ఞాపకాలను ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు నెమరువేసుకుంటున్నారు. సాంస్కృతిక రంగంలో పాట ఉన్నని రోజులు సాయి చంద్ మా చెంతనే ఉంటాడని కన్నీటి వీడ్కోలు పలకుదాం.

# పాస్టర్ గడ్డం వెంకట్ రెడ్డి (యెబు)పార్థివా దేహానికి నివాళులు





- క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి రెవ ఇరుగు సంసోన్
- బిషప్ డా దుర్గం ప్రభాకర్

**ఆత్మకూర్ (యస్), జూన్ 29(తీన్మార్ న్యూస్):**

మండల కేంద్రంలోని దాచారం గ్రామం లో పాస్టర్ గడ్డం వెంకట్ రెడ్డి (యోబు) వయస్సు (54) వారు 25 సంవత్సరాల క్రితం యేసు క్రీస్తు ను సొంత రాక్షకునిగా అంగీకరించి, తన జీవితాన్ని ప్రభు కు సమర్పించుకొని చుట్టూ ప్రక్కల గ్రామాలలో కాళీ నడకన, సైకిల్ మీద ఎన్నో గ్రామాలు తిరిగి సువార్త ను ప్రకటించారాని, గత కొంత కాలంగా అనారోగ్యం తో బాధపడుతూ బుధవారం రాత్రి 11:30 సమయంలో ప్రభు నందు నిద్రించ్చినారనీ గొప్ప భక్తున్ని కోల్పోయమని రాష్ట్ర అధ్యక్షులు రెవ ఇరుగు సంసోను ఆవేదన వ్యక్తం చేస్తూ వారి పార్థివ దేహం నకు సమాధి పేటెను బహుకరించారు. ఈ సందర్భంగా తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిషప్ డా.దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ తన తల్లి గడ్డం పున్నమ్మను పరామర్శించి ఓదార్చారు. వారి కొరకు ప్రత్యేకంగా ప్రార్థించి నివాళులు అర్పించినారు. గొప్ప దైవజనులను కోల్పోయినమని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవ. డా.. శాంత్తయ్య, రెవ.డా.జలగం జేమ్స్, రెవ. డా.పి.మార్క్, పాపమ్మ పాస్టరమ్మ, పూలమ్మ పాస్టరమ్మ, పి. వి.బోయాజ్, పాస్టర్ బోనగిరి స్టిఫెన్, పాస్టర్ వరికుప్పల మత్తయి, సుధాకర్, ప్రేమ్ సాగర్, రెవ.శ్యాగ యాకోబు, మోషే, ప్రభు కుమార్, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిచంద్‌ను తెలంగాణ సమాజం మరవదు సాయిచంద్ ఆకస్మిక మరణం విచారకరం

- యాచారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్



**యాచారం, జూన్ 29(తీన్మార్ న్యూస్):**

ప్రముఖ గాయకుడు ఉద్యమ కారుడు తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఆద్యం పోసిన వ్యక్తి రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చందు మరణం పార్టీకి తీరని లోటు అని యాచారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ అన్నారు. గురువారం గుర్రంగూడలోని ఆయన స్వగృహంలో సందర్శించి, తన పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాలులు అర్పించారు. రమేష్ గౌడ్ మాట్లాడుతు ఉద్యమంలో సాయి చందు పాత్ర విస్మరించ లేనిది అని తన ఆత్మకు శాంతి చేకూరాలని తెలంగాణ గడ్డ ఒక మంచి గాయకుణ్ణి కోల్పోయింది అని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని బగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు.

## రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీలో యువత ఎక్కవ సంఖ్యలో పాల్గొనాలి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్



**ఇబ్రహీంపట్నం, జూన్ 29(తీన్మార్ న్యూస్):**

రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ లో ఎక్కువ సంఖ్యలో యువత పాల్గొనాలని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్ (మామ) పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ యూత్ క్విజ్ పోటీ దివంగత భారత ప్రధాని రాజీవ్ గాంధీ విలువలు, ఆదర్శాలను ప్రోత్సహించడం, భారతదేశ చరిత్ర, రాజకీయాలు, సమాజం, సంస్కృతికి సంబంధించిన వివిధ అంశాల గురించి పాల్గొనేవారిలో జ్ఞానాన్ని, అవగాహనను పెంపొందించడం రాజీవ్ గాంధీ యువత క్విజ్ యొక్క లక్ష్యం ఆకర్షణీయమైన, మేధోపరమైన ఉత్తేజపరిచే క్విజ్ పోటీల శ్రేణి ద్వారా, రాజీవ్ గాంధీ యూత్ క్విజ్ యువకులను మరింత పరిజ్ఞానం, సమాచార పౌరులుగా మార్చడానికి, వారి విమర్శనాత్మక ఆలోచన, పరిశోధన, కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. అదనంగా, రాజీవ్ గాంధీ యూత్ క్విజ్ వారి కమ్యూనిటీలలో సానుకూల ప్రభావం చూపడానికి పాల్గొనేవారిని ప్రేరేపించడానికి, ప్రేరేపించడానికి ప్రయత్నిస్తుంది, అందరికీ మరింత సమానమైన, కలుపుకొని, స్థిరమైన భవిష్యత్తును నిర్మించడంలో దోహదపడుతుంది అని అన్నారు. రాజీవ్ గాంధీ యూత్ క్విజ్ కాంపిటీషన్ లో 16 నుండి 35 ఏళ్ల వయస్సు ఉన్న వారు అర్హులని, రిజిస్ట్రేషన్ చివరి తేదీ జూలై 1, 2023,పరీక్షా నిర్వహణ తేది జూలై 2, 2023న ఉంటుందన్నారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలోని యువకులను ప్రోత్సహించడం కోసం రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 7661899899 నెంబరు కు మిస్డ్ కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు కోసం వెబ్ సైట్ rajivgandhiyouthquiz.comలేదా8142903456,8142803456 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమములో ఇబ్రహీంపట్నం జెడ్ పి టి సి మహిపాల్, ఆదిబట్ల మున్సిపాలిటీ అధ్యక్షుడు శేరిగూడ శంకర్, గ్రామ అధ్యక్షుడు యాదిగిరి, ఇతర గౌరవనీయ సభ్యులు తధితరులు పాల్గొన్నారు.

## మౌర్య సాయి చందుచిత్రపటానికి ఘన నివాళులు

- డీసీఎంఎస్ మాజీ జిల్లా డైరెక్టర్ జేల్లా వెంకటేష్
- మండల నాయకులు గోదాసు పృద్విరాజ్



**రామన్నపేట, జూన్ 29(తీన్మార్ న్యూస్):**

ప్రముఖ గాయకుడు, తెలంగాణ ఉద్యమ కారుడు, తెలంగాణ ఉద్యమాన్ని ఉధ్రుతలుగించిన ఉద్యమ గాయకుడు, యువకిశోరం, తెలంగాణ ముద్దుబిడ్డ (రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్) సాయిచందు గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరం. రామన్నపేట మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ వద్ద రామన్నపేట బిఆర్ఎస్ పార్టీ నాయకులు పటానికి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోట సుధాకర్, కొమ్ము శేఖర్, వైద్యం సాయి, కేషవాదాసు ఉదయ్, మంద్ర నరేష్, బుర్రి రవి, బంగ్లా శ్రీను, ఊట్కూరి శ్రీను, జవ్వాజి శ్రీకాంత్, కళ్యాణ్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో భక్తిశ్రద్ధలతో పవిత్ర బక్రీద్ జరుపుకుంటున్న ముస్లింలు



**తుర్కపల్లి, జూన్ 29(తీన్మార్ న్యూస్):**

ముస్లిం సోదరులు పవిత్రమైన బక్రీద్ పండుగను గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని నూతన గా నిర్మించినా మసీద్ లో ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించి పరస్పరం ఆలింగనంతో శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ముస్లిం పెద్ద మొలి సాబ్ సాకీబ్ ఆధ్వర్యంలో బక్రీద్ పండుగ నమాజును ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ త్యాగానికి మరో పేరు బక్రీద్ పండగని అన్నారు. రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసి పాడి పంటలతో ప్రజలు సుఖంగా ఉండాలని మత పెద్దలు కోరారు. మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యత, త్యాగం, భక్తి, విశ్వాసం, శాంతి వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి జాంగిర్, గౌస్, షేక్ బురాన్, మస్తాన్, చాంద్ పాషా, ఇమ్రాన్, యూసుఫ్, షరీఫ్, యాకూబ్, షాదుల్లా, మౌలానా, అబ్దుల్, కరీం, అజీజ్, తదితరులు, పాల్గొన్నారు.

## మంత్రి జగదీశ్వర్ రెడ్డి ని కలిసిన ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి ప్రవీణ్, డైరెక్టర్లు





**రాజాపేట, జూన్ 29(తీన్మార్ న్యూస్):**

ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ మిగతా డైరెక్టర్లు గురువారం సూర్యాపేటలో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ని కలిశారు. ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు కలిసి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి అభిషేక లడ్డు ప్రసాదం ఇచ్చి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల బిఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, జాల సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జెల్ల బిక్షపతి గౌడ్, ఎర్రగోకుల జస్వంత్, గంధమల్ల సురేష్ తదితరులు ఉన్నారు. ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ దంపతులను రాజపేట టిఆర్ఎస్ నాయకులను మంత్రి జగదీష్ రెడ్డి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మంత్రి జగదీష్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## భక్తి,త్యాగం,కరుణలకు ప్రతి రూపమే బక్రీద్

- సమాజ హితాన్ని కోరుకునే పర్వదినం
- సర్వమత సౌభ్రాతృత్వానికి తెలంగాణా ప్రతీక
- మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట



**సూర్యాపేట టౌన్, జూన్ 29(తీన్మార్ న్యూస్):**

భక్తి, త్యాగం, కరుణలకు బక్రీద్ ప్రతి రూపమని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అభివర్ణించారు. సమాజ హితాన్ని కోరుకునే పర్వదినమని ఆయన చెప్పారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ ఈద్గ వద్ద జరిగిన బక్రీద్ పర్వదినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. బక్రీద్ సందర్భంగా జరిగిన ప్రార్థనలలో పాల్గొన్న ముస్లిం సోదరులకు ఆయన స్వయంగా కలిసి అలాయ్ బలాయ్ చేసుకున్నారు. అనంతరం మంత్రి జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సర్వమత సౌభ్రాత్వానికి తెలంగాణా ప్రతీకగా నిలిచిందన్నారు. గంగా జమునా తెహజీబ్ ను కాపాడుకుంటూ తెలంగాణ ఆధ్యాత్మిక పరంపరను కొనసాగిస్తున్నామన్నారు. స్వరాష్ట్రంలో సూపరిపాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమానికి పెద్ద పీట వేసిందన్నారు. మైనారిటీ సంక్షేమంతో పాటు మైనారిటీలను ఉన్నత విద్యావంతులు గా తీర్చి దిద్దేందుకు మైనారిటీ గురుకులాలు నెలకొల్పిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.

## బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన పోత్నాక్

- బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని భువనగిరి
- పట్టణంలో ఈద్గా వద్ద ప్రార్థనలు
- మైనారిటీ సోదరులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు



**భువనగిరి జిల్లా ప్రతినిధుల, జూన్ 29(తీన్మార్ న్యూస్):**

బక్రీద్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నేడు మైనారిటీ సోదర సోదరీమణులు ఎంతో భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రార్థనలు చేస్తారని తదనంతరం వారు సంపాదించిన దానిలో నాలుగు భాగాలుగా చేసి పేదవారిని, ఇరుగుపొరుగు వారిని గుర్తించి వారికి వారికి తోచిన విధంగా సహాయంగా తోడ్పాటునందిస్తారని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ మజార్ బబ్లు, మైనార్టీ నాయకులు కౌసర్ మహమ్మద్, భారీ అమానత్ సల్మాన్, జుబేర్ ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

## సాయిచంద్ భౌతికకాయానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి నివాళులు



**ఇబ్రహీంపట్నం, జూన్ 29(తీన్మార్ న్యూస్):**

ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమనేత,రాష్ట్ర గిడ్డంగుల అభివృద్ధి సంస్థ ఛైర్మెన్ వేద సాయిచంద్ (39) మృతదేహానికి గుర్రంగూడలోని ఆయన స్వగృహంలో బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్య క్షులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి నివాళులర్పించారు. సాయిచంద్ మరణంతో తెలంగాణ సమాజం ఒక గొప్ప గాయకున్ని, కళాకారున్ని కోల్పోయిందని మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. చిన్నతనంలోనే అద్భుతమైన ప్రతిభను సొంతం చేసుకున్న బిడ్డ సాయిచంద్ అని పేర్కొన్నారు. మరింత ఉన్నతస్థాయికి ఎదిగే దశలో అకాల మరణం ఎంతో బాధాకరమని విచారం వ్యక్తంచేశారు. సాయి చంద్ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, నిజాయితీ గల సైనికుడు సాయి చంద్ తన పాట ఖండాంతరాలు దాటాయి,సాయి చందు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

## మోడీ హయాంలో గతంలో ఎన్నడూ లేనంతగా గ్రామాల అభివృద్ధి

- బీజేపీ ఆధ్వర్యంలో మహాజన్ సంపర్క్ అభియాన్
- భువనగిరి మాజి పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్
- ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాష

**యాచారం, జూన్ 29(తీన్మార్ న్యూస్):**



రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు మహాజన్ సంపర్క్ యోజన ఇంటింటికి బిజెపి కార్యక్రమం లో భాగంగా బిజెపి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్ ఆధ్వర్యంలో గడ్డమల్లయ్య గూడా గ్రామం లో ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి పనులు గురించి కరపత్రాల ద్వారా ప్రచారం చేసిన కార్యక్రమాలకు భువనగిరి మాజి పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్, ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలు నరేంద్ర మోడీ ప్రభుత్వం పంపిన నిధులుతోనేనని వాటిలో కిసాన్ సమ్మాన్ నిది, ఉచిత రేషన్, స్మశాన వాటికలు,డంపింగ్ యార్డ్స్, నర్సరీ లు, చెత్త తీసుకెళ్లే ట్రాక్టర్, రోడ్డుకు ఇరువైపులా చెట్లు, కరోనా వాక్సిన్, ఉపాధి హామీ పనులు, సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని అన్నారు. ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలకు కారణమైన మోడీ కి 9090902024 నంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి మద్దత్తు తెలుపాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో నాగని యాదయ్య, గోగికర్ రమేష్, రాయకంటి విజయ్ కుమార్, పుప్పాల శాంతి కుమార్, ఉపసర్పంచ్ పల్లపు నరేష్, పత్తి రాజు, నడుకుడి కృష్ణ, ఎలిమినేటి శ్రీనివాస్ రెడ్డి, సంగేమ్ శ్రీనాథ్ సంతోష్ గుప్త గ్రామ బూత్ అధ్యక్షులు పరమేష్, శ్రీశైలం, గ్రామ బిజెపి సీనియర్ నాయకులు గౌర లక్ష్మన్, భాష, గౌర కుమార్, కే వెంకటేష్, బి.వెంకటేష్ ఇ శ్రీశైలం, వీరన్న, ఐలయ్య, ఏ.వినోద్, జి శ్రీశైలం, ఏ.మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## యాచారం మండలం మంతన్ గౌరెల్లి ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**యాచారం, జూన్ 29(తీన్మార్ న్యూస్):**

ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు, యాచారం మండలం అధ్యక్షులు కొమ్ము మహేష్ మాదిగ, ఉపాధ్యక్షులు మంద లింగం మాదిగ, ఆధ్వర్యంలో మాదిగ జాతిని మేలుకొలుపుతూ ఎమ్మార్పీఎస్ సంస్థ గత నిర్మాణంలో భాగంగా రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మంథన్ గౌరెల్లీ గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎమ్మెస్ ఎఫ్ గ్రామ కమిటీలు ఎన్నుకున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కో-కన్వీనర్ పోతుగంటి కృష్ణ మాదిగ హాజరు అయ్యారు. ఎమ్మార్పీఎస్ మంతన్ గౌరెల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా పోలే రాజు మాదిగ, ఉపాధ్యక్షులు ఈర్ల వంశీ మాదిగ, ప్రధాన కార్యదర్శి గ్యార శివ మాదిగ, ఎమ్మెస్ఎఫ్ గ్రామ కమిటీ అధ్యక్షులు కనుక సాయి కిరణ్ మాదిగ, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మాదిగ, క్రాంతికుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యదర్శి ఆలంపల్లి ప్రవీణ్ కుమార్ మాదిగ, కార్యవర్గ సభ్యులు ఆకారపు యాదయ్య మాదిగ, కే.విష్ణు మాదిగ, కనుక యాదయ్య మాదిగ, ఎంఎస్ఎఫ్ కమిటీ సభ్యులు ఈర్ల భాను మాదిగ, కనుక శివ మాదిగ, ఎమ్మార్పీఎస్ గౌరవ సలహాదారులు ఈర్ల జంగయ్య మాదిగ లను ఎన్నుకున్నారు.

## ఘనంగా చెన్నకేశవ స్వామి ఆలయంలో తొలి ఏకాదశి వేడుకలు



రామన్నపేట, జూన్ 29(తీన్మార్ న్యూస్):

రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో తొలి ఏకాదశి వేడుకలు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మరల మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు గీతా పారాయణం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు గోపి చార్యులు తొలి ఏకాదశి పండుగ విశిష్టత ను భక్తులకు వివరించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ లవణం ఉపేంద్ర, హనుమాన్ ఆలయ కొంపల్లి విజయానందం, అయ్యప్ప స్వామి ఆలయ అధ్యక్షులు కాలేరు వీరేశం, శేఖర్ రెడ్డి, బాబు, గోదాసు అంజయ్య, తాటికొండ లత సూర్యనారాయణ, లంకల బిక్షపతి, గంజి నరేష్, కొత్త మాసం మధు, కొత్త మాస్ భవాని నవీన్, కొంపెల్లి సుమలత, నవ్య, లవణం జానకి, సులోచన, పావని నరేంద్ర, సిరి రమేష్, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సాయి చందు అకాల మరణానికి చింతిస్తూ ఘన నివాళులు

**- ఆత్మకూరు ఎం మండల శాఖ**



ఆత్మకూరు, జూన్ 29(తీన్మార్ న్యూస్):

మండల కేంద్రంలో గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చందు అకాల మరణానికి చింతిస్తూ కవి గాయకుడు సాయి చందు తో ఉద్యమ సమయంలో ఆత్మకూరు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.!నిన్న రాత్రి గుండెపోటుతో మరణించిన సాయి చందు ఫోటో కి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కోరే వెంకన్న, సెక్రెటరీ జనరల్ పాశం ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ యాస కవిత, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మేడి రామ నరసయ్య, మండల ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్ గౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్, మండల ఉపాధ్యక్షులు గొడ్డేటి శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షులు తవిటీ వెంకటేశ్వర్లు, గ్రామ రైతు కోఆర్డినేటర్లు నాతి స్వామి గౌడ్, నాతి రాజు గౌడ్, మండల నాయకులు బెజ్జరబోయిన సతీష్, మజ్జిగ రాంబాబు, అబ్బ సాయిలు, తిర్మల్ రెడ్డి, చుంచు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారత అంతర్గ వ్యవహారలపై ఒబామా విపరీత వ్యాఖ్యలు

- **అతడో ప్రైవేట్ వ్యక్తని అంటూ శ్వేతసౌధం ఖండన**
- **ఒబామా తీరును దుయ్యబట్టిన రాజ్‌నాథ్, నిర్మలా సీతారామన్**

వాషింగ్టన్,జూన్ 29(తీన్మార్ న్యూస్) :

భారత దేశంలో మైనారిటీల రక్షణ గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాను అమెరికా ప్రభుత్వం సున్నితంగా పక్కనబెట్టింది. ఆయన పట్ల సమున్నత గౌరవం ఉన్నప్పటికీ, ఆయన ఓ ప్రైవేటు వ్యక్తి అని, శ్వేత సౌధంతో ఆయనకు సమన్వయం లేదని తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవల అమెరికా ప్రభుత్వ అతిథిగా సమున్నత గౌరవం పొందుతూ ఆ దేశంలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ దేశాధ్యక్షుడు జో బైడెన్ దంపతులు అత్యంత ఆత్మీయతతో మోదీని ఆహ్వానించి, గౌరవించారు. జూన్ 22న వైట్ హౌస్ సౌత్ లాన్‌లోకి బైడెన్ అత్యంత గౌరవ, మర్యాదలతో మోదీని ఆహ్వానించారు. అదే రోజు బరాక్ ఒబామా ఓ టీవీ చానల్‌తో మాట్లాడుతూ, మెజారిటీ హిందూ ఇండియాలో ముస్లిం మైనారిటీల రక్షణ గురించి మోదీతో బైడెన్ మాట్లాడాలన్నారు. తాను మోదీతో మాట్లాడి ఉంటే, తన వాదనలో కొంత భాగం భారత దేశంలో మైనారిటీల హక్కుల గురించే ఉంటుందన్నారు. దేశంలోని మైనారిటీల హక్కులను భారత దేశ ప్రధాన మంత్రి కాపాడకపోతే, భారతదేశం విడిపోయే అవకాశం బలంగా ఉంటుంది. ఈ విస్తృత అంతర్గత సంఘర్షణలు 'ముస్లిం ఇండియా', 'హిందూ ఇండియాల ప్రయోజనాలకు విరుద్ధం అని అన్నారు. ఒబామా వ్యాఖ్యలు మన దేశంలో రాజకీయ ప్రకంపనలు సృష్టించాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఆయనను తీవ్రంగా విమర్శించారు. ముస్లింలు అధికంగా ఉన్న ఆరు దేశాలపై ఒబామా నేతృత్వంలోని అమెరికా బాంబులు కురిపించిందని నిర్మల సీతారామన్ గుర్తు చేశారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ స్పందిస్తూ, భారత దేశంలోనే చాలా మంది హుస్సేన్ ఒబామాలు ఉన్నారని, అలాంటివారిపై అస్సాం పోలీసులు చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఓ జాతీయ పత్రిక శ్వేత సౌధం సీనియర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌ను ఇంటర్వ్యూ చేసింది. ఆ అధికారి ఆ పత్రికకు తెలిపిన వివరాల ప్రకారం, ప్రధాని మోదీతో ప్రతి అంశాన్ని బైడెన్ ప్రస్తావించారు. అదేవిధంగా మోదీ కూడా బైడెన్‌తో ప్రతి అంశం గురించి మాట్లాడారు. అయితే ఈ సంభాషణ గౌరవప్రదంగా, హుందాగా జరిగింది. ఒబామా కఠిన సందేశాన్ని పంపించడం, బైడెన్ ఇండియాను మచ్చిక చేసుకోవడంలో 'మంచి పోలీసు-చెడ్డ పోలీసు' విధానం ఉందనే ఊహాగానాల్లో నిజం ఉందా అని ఆ పత్రిక ప్రశ్నించినపుడు ఆ అధికారి స్పందిస్తూ, అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా పట్ల తమకు గొప్ప గౌరవం ఉందని, అయితే ఆయన ఓ ప్రైవేటు వ్యక్తి అని, ఆయన మాటలు తమతో సమన్వయంతో మాట్లాడినవి కాదని చెప్పారు. బైడెన్-మోదీ మధ్య జరిగిన ప్రైవేటు సంభాషణ స్వభావాన్ని తాను వివరించలేనని చెప్పారు. అయితే ప్రతి అంశాన్నీ, ప్రతి సమస్యను వారు చర్చించారని చెప్పగలనని తెలిపారు. అత్యున్నత స్థాయి హుందాతనంతో ఈ పని చేయడం బైడెన్ శైలి అని తెలిపారు. సన్నిహిత భాగస్వామ్య స్ఫూర్తితో మాట్లాడటం, భాగస్వాములను గౌరవంగా చూడటం బైడెన్ శైలి అని చెప్పారు. ప్రధాని మోదీతో కూడా ఈ విధంగానే ఆయన వ్యవహరించారని భావిస్తున్నాన న్నారు. చర్చించాలని కోరుకునే అంశాలు ప్రతి దేశానికి ఉంటాయన్నారు. సమస్యల గురించి నేరుగా మోదీతో బైడెన్ మాట్లాడటం కాదని, మోదీ కూడా కొన్ని అంశాలను లేవనెత్తాలని కోరుకుంటారని అన్నారు. సమస్యలను గౌరవప్రదంగా చర్చించడానికి వారి మధ్యగల గాఢమైన సత్సంబంధాలు అవకాశం కల్పించాయన్నారు. తాను చెప్పినదానిని ఎదుటివారు గౌరవభావంతో విన్నారనే విశ్వాసం కలిగేలా వారు మాట్లాడుకున్నారని చెప్పారు.

## విశాఖలో వరుస కిడ్నాప్ ఘటనల కలకలం

- **రియల్టర్ శ్రీనివాస్ దంపతుల కిడ్నాప్**
- **పోలీసుల అదుపులో నలుగురు నిందితులు**

విశాఖపట్టణం,జూన్ 29(తీన్మార్ న్యూస్) :

వరుస కిడ్నాప్ ఘటనలు విశాఖలో కలకలంరేపుతున్నాయి. ఎంపీ కుటుంబసభ్యుల కిడ్నాప్ వ్యవహారం మరవకముందే మరో ఘటన జరగడంతో కలకలం రేగింది. విశాఖలో రియల్టర్ కుటుంబం కిడ్నాప్‌నకు గురైంది. గుర్తు తెలియని వ్యక్తులు శ్రీనివాస్ అనే రియల్టర్‌తో పాటు ఆయన భార్య లోవ లక్ష్మిని కిడ్నాప్ చేశారు. విశాఖలో 4 వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో దంపతులిద్దరూ కిడ్నాప్‌నకు గురయ్యారు. కిడ్నాప్‌నకు పాల్పడిన నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శ్రీనివాస్ దంపతులు విజయవాడ నుంచి విశాఖకి కొద్ది రోజుల క్రితం వ్యాపారం నిమిత్తం వచ్చారు. 2021 జూన్‌లో విజయవాడలో రియల్టర్ శ్రీనివాస్‌ని చీటింగ్ కేసులో పటమట పోలీసులు అరెస్ట్ చేశారు. రూ.3 కోట్లను శ్రీనివాస్ కాజేసినట్లు ఆరోపణలు వచ్చాయి.. అందులో 60 లక్షల రూపాయల ఇవ్వాలని కిడ్నాప్ చేసిన దుండగులు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కిడ్నాపర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. ఈ కిడ్నాప్ ఎపిసోడ్‌కు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కేసులో పూర్తి వివరాలు బయటకు వచ్చిన తర్వాత వెల్లడించే అవకాశం ఉంది. ఇటీవల ఎంపీ కుటుంబం కిడ్నాప్ కు గురైంది. అది కూడా రియల్ ఎస్టేట్ వివాదమేనన్న అనుమానాలు వినిపించాయి. ఇద్దరు రౌడీషీటర్లు రెండు రోజుల పాటు ఎంపీ కుటుంబాన్ని ఆయన స్నేహితుడైన ఆడిటర్ గన్నమనేని వెంకటేశ్వరరావును అదుపులో ఉంచుకుని లక్షల నగదు తమ ఖాతాకు బదిలీ చేయించు కున్నారు . చివరకు విషయం గుర్తించి ఎంపీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగు చూసింది. వెంటనే కిడ్నాపర్లను పట్టుకున్నారు. కానీ ఈ కేసులో ఇంకా ఎన్నో అనుమానాలు మిగిలిపోయి ఉన్నాయి. రియల్ ఎస్టేట్ గొడవ కాదని రౌడీషీటర్లే డబ్బుల కోసం కిడ్నాప్ చేశారని పోలీసులు అధికారికం గా ప్రకటించారు. అయితే ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ విశాఖలో బడా రియల్ ఎస్టేట్ వ్యాపారి కావడంతో ఇందులో ఏవో లొసులుగు ఉన్నాయని జనం నమ్ముతున్నారు.విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ చేస్తామని సీఎం జగన్ ప్రకటించిన తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ఊపందుకున్నాయి. అదే సమయంలో రియల్ ఎస్టేట్ గొడవలు కూడా ప్రారంభమయ్యాయి. అధికార పార్టీ నేత ల ప్రమేయంతో సెటిల్మెంట్ లు కూడా చేస్తున్నారన్న ప్రచారం జరుగుతూండటంతో.. ఇవి మరీ ఎక్కువ అయ్యాయి. ఈ క్రమంలో తరచూ కిడ్నాప్ లు చోటు చేసుకుంటూండటం.. అక్కడి ప్రజల్లో భయాందోలనలకు గురి చేస్తోంది. అయితే పోలీసులు మాత్రం విశాఖలో రౌడీషీటర్లను ఏరి వేశామని ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదని చెబుతున్నారు.

## గుండాల మండల కేంద్రంలో ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ చేసిన బీర్ల ఐలయ్య



గుండాల, జూన్ 29(తీన్మార్ న్యూస్):

మండల కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల ఐలయ్య పర్యటించారు. గుండాల మండల కో అప్షన్ సభ్యుడు మహమ్మద్ షర్ఫుద్దీన్ ఇంట్లో బక్రీద్ పండుగ సందర్భంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. దింతో పాటు కాంగ్రెస్ పార్టీ ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేశారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కొలిపాక నరసింహను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆవుల కొండయ్య తల్లి మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల ఐలయ్య వీరితో పాటు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలను పొందాలి

- **జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్**





సూర్యాపేట టౌన్, జూన్ 29(తీన్మార్ న్యూస్):

వ్యాపారంలో రాణిస్తూ వినియోగదారుల మన్ననలను పొందాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంజీరోడ్‌లో నిర్వాహకులు గుగులోతు సంధ్య రమేష్ ఆధ్వర్యంలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన మై డిజైనర్ మెన్స్ వేర్‌ను ప్రారంభించి మాట్లాడారు. వస్త్ర దుకాణం లో నాణ్యత ప్రమాణాల్ని పాటిస్తూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగుల కొరకు ఎదురు చూడకుండా ప్రస్తుతం పోటీ యుగంలో యువత స్వశక్తితో ఎదిగేందుకు కృషి చేయాలని చెప్పారు. విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి కృషి తో పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ నాయక్, శ్రీరామ్, వెంకన్న, నగేష్, వెంకటేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## జెడ్డా అమెరికన్ కాన్సులేట్ పై దాడి

- **ఇద్దరిని కాల్చివేసిన సాయుధదళాలు**

జెడ్డా,జూన్ 29(తీన్మార్ న్యూస్) :

జెడ్డాలోని అమెరికన్ కాన్సులేట్ పై దాడి చేసిన సాయుధుడితో సహా ఇద్దరు వ్యక్తులు బుధవారం సాయంత్రం భద్రతా దళాల ఎదురు కాల్పులలో మరణించినట్లు సౌదీ గెజిట్ దినపత్రిక గురువారం తెలిపింది. జెడ్డాలోని అమెరికన్ కాన్సులేట్ పై దాడి చేసిన సాయుధుడు భద్రతా దళాల ఎదురుకాల్పులలో మరణించగా కాన్సులేట్‌కు భద్రతా విభాగంలో పనిచేస్తున్న నేపాలీ కార్మికుడు ఒకరు ఎదురుకాల్పులలో తీవ్రంగా గాయపడి మరణించినట్లు అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ సంఘటన పూర్వాపరాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు మక్కా పోలీసులు తెలిపారు. బుధవారం సాయంత్రం 6.45 గంటల ప్రాంతంలో జెడ్డాలోని అమెరికన్ కాన్సులేట్ భవనం సమీపంలో చేతిలో గన్‌తో కారు దిగిన ఒక వ్యక్తి అక్కడ విధి నిర్వహణలో ఉన్న భద్రతా సిబ్బంది కాల్పులు జరిపేందుకు ప్రయత్నించగా పరిస్థితికి అనుగుణంగా భద్రతా సిబ్బంది స్పందించినట్లు పోలీసులు తెలిపారు.

## ఈటెల భద్రతపై డిసిపి ఆరా

- **రాజేందర్ నివాసంలో అరగంటపాటు చర్చ**

హైదరాబాద్,జూన్29(తీన్మార్ న్యూస్) :

బిజెపి ఎంఎల్ఎ ఈటల రాజేందర్ నివాసంలో అరగంటపాటు డిసిపి సందీప్ రావు సమావేశమయ్యారు. భద్రత అంశంపై ఈటలతో డిసిపి చర్చించారు. ఈటల భద్రతపై డిజిపికి డిసిపి నివేదిక ఇవ్వనున్నారు. ఈటల చెప్పిన అంశాలను డిజిపి వివరిస్తామన్నారు. ఈటల రాజేందర్ తనకు ప్రాణహాని ఉందని పలుమార్లు మీడియాతో చెప్పిన విషయం తెలిసిందే. హుజూరాబాద్‌లో ఈటెల వర్సెస్ ఎంఎల్‌సి పాడి కౌశిక్ రెడ్డి రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్నారు. గత కొన్ని రోజుల ఇద్దరు మధ్య పచ్చి గడ్డి వేసిన మంటలు అంటుకునేవిధంగా ఆరోపణలు చేసుకుంటున్నారు. పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్ కులాన్ని అసభ్యమైన పదజాలంతో తిట్టిన విషయం తెలిసిందే.

# తెలంగాణలో.. మళ్లీ బిఆర్ఎస్‌దే అధికారం

- **99 సీట్లతో హ్యాట్రిక్ విజయం కొట్టబోతున్నాం**
- **గత సిఎంలకు కెసిఆర్ పాలనకు ఎంతో తేడా ఉంది**
- **అన్నిరంగాల్లో అభివృద్ధి లక్ష్యంగా కెసిఆర్ పాలన**
- **క్రెడాయ్ కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి కెటిఆర్**

హైదరాబాద్,జూన్29(తీన్మార్ న్యూస్) :

తెలంగాణలో మరో ఐదు నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారాన్ని దక్కించుకుంటుందని మంత్రికే టీఆర్ ధీమా వ్యక్తం చేశారు. మొత్తంగా 99 స్థానాల్లో విజయం సాధిస్తామన్నారు. హ్యాట్రిక్ విజయం ఖాయమని అన్నారు. ఈ తొమ్మిదేళ్లలో ప్రజలు చూసింది కేవలం ట్రైలరేనన్నారు. కేసీఆర్ ఆలోచనల్లో ఇంకా చాలా ప్రణాళికలు ఉన్నాయన్నారు. నానక్ రామ్ గూడలో క్రెడాయ్ కార్యాలయాన్ని కేటీఆర్ ప్రారంభించారు. హైదరాబాద్ ఎంతో అభివృద్ధి చెందిందని.. ద్వితీయ శ్రేణి నగరాల్లో 50వేల ఐటీ ఉద్యోగాలను సృష్టంచడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నానని తెలిపారు. ఈ సందర్భంగా గత ముఖ్యమంత్రులతో పోలిస్తే కేసీఆర్ ఎంత భిన్నంగా పరిపాలించారో విశ్లేషించారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రులుగా పని చేసిన చంద్రబాబు, వైఎస్ఆర్.. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్య ఉన్న తేడా ఏంటో మున్సిపల్ మంత్రి కేటీఆర్ వివరించారు. చంద్రబాబు ఐటీ, బిజినెస్ రంగాలను ముందుకు నడిపించారు. తనను తాను ఒక సీఈవోగా అభివర్ణించుకునే వారన్నారు. వైఎస్ఆర్ రైతులు, సంక్షేమం, పేదలపై దృష్టి పెట్టారు. వారిద్దరూ కేవలం కొన్ని రంగాలనే ఎంచుకొని రాష్టాన్ని పాలించారున్నారు. కానీ, సీఎం కేసీఆర్ తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటూనే.. మరో వైపు వ్యవసాయాన్ని అగ్రగామిగా నిలిపారన్నారు. రైతులు, ప్రజల సంక్షేమాన్ని కూడా ఆయన మారువలేదని మంత్రి కేటీఆర్ క్రెడాయ్ సభ్యులకు తెలిపారు. అన్ని వర్గాల వారి సంక్షేమానికి కేసీఆర్ పని చేసినందున వచ్చే ఎన్నికల్లో ఆయన మరోసారి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 24 గంటల కరెంటు ఇస్తున్నాము. నీళ్ల బాధ తీరింది. ఎండాకాలంలో కూడా చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయిన కేటీఆర్ చెప్పారు. 1940లో కట్టిన అప్పర్ మానేరు కోసం రైతులు హైదరాబాద్ వరకు పాదయాత్రలు చేసిన రోజులు ఉన్నాయి. కానీ ఇప్పుడు ఆ ప్రాజెక్టు ఎండాకాలంలో కూడా నిండు కుండలా ఉందని చెప్పారు. ఇలాంటి మార్పులు రావాలంటే నాయకుడిలో చిత్తశుద్ధి, అకుంఠిత దీక్ష ఉండాలని మంత్రి కేటీఆర్ అన్నారు. 67 ఏళ్లలో జరగని అభివృద్ధి 9 ఏళ్లలోనే సాధ్యపడిందంటే అందుకు సీఎం కేసీఆర్ దార్శనికతే కారణమని మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ నగరం నాది అని చెప్పుకోవడానికి మనమే కాకుండా, మన పిల్లలు కూడా గర్వ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో ఎన్నో అనుమానాలు, అపోహలు ఏర్పాడ్డాయి. ముఖ్యంగా నిర్మాణ రంగంలో ఉన్న వాళ్లు చాలా కంగారు పడ్డారు. 10 ఏళ్ల క్రితం ఇందిరా పార్క్ వద్ద పారిశ్రామికవేత్తలు ధర్నా చేశారు. పవర్ హాలీడేలు పెడితే మేము ఎలా బతకాలి, మా కార్మికులకు ఎలా ఉపాధి దొరుకుందని ఆవేదన చెందారు. ఒక వైపు రైతుల ధర్నాలు. మోటార్లకు కరెంటు కావాలని.. మరోవైపు నీళ్ల గోస ఉండేది. అప్పట్లో ఊర్లలోకి పోవాలంటే భయమేస్తుండేది. కరెంటు, నీళ్లకు కూడా ఈ ప్రాంతం చాలా ఇబ్బంది పడిందని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. సాయిచంద్ మరణంతో కార్యక్రమం రద్దు చేయాలనుకున్నామని.. కానీ తప్పనిసరి పరిస్థితుల్లో కార్యక్రమానికి హాజరయ్యానని కేటీఆర్ తెలిపారు. సాయిచంద్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.



# నేడు పోడు పట్టాల పంపిణీకి శ్రీకారం

- ఆసిఫాబాద్ జిల్లాలో పంపిణీ చేయనున్న కేసీఆర్
- సీఎం రాక సందర్భంగా భారీగా ఏర్పాట్లు
- కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాల ప్రారంభోత్సవం
- ఏర్పాట్లను మరోమారు పరిశీలించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి









**ఆసిఫాబాద్, జూన్ 29(తీన్మార్ న్యూస్):**

పోడు పట్టాల పంపిణీకి రంగం సిద్ధం అయ్యింది. సిఎం కెసిఆర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం ఆసిఫాబాద్ జిల్లాలో శుక్రవారం శ్రీకారం చుట్టనున్నారు. తరవాత జిల్లాల్లో మంత్రులు, ఎమమెల్యేలు తమ పరిధిలో ఉన్న పట్టాలను పంపిణీ చేస్తారు. పలు కార్యక్రమాల్లో పాల్గొనేం దుకు ఈ నెల 30న శుక్రవారం సీఎం కేసీఆర్ జిల్లా కేంద్రానికి రానున్న నేపథ్యంలో అధికారులు కట్టుదిట్ట మైన ఏర్పాట్లను చేశారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మరోమారు గురువారం ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులు నేతలతో కలసి ఆయన సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి ఆశ్రమ పాఠశాల వరకు రోడ్డుకిరు వైపులా బారీగేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఉపాధి హామీకూలీలతో మొక్కలు నాటారు. కుమ్రం భీం చౌక్ కూడలి నుంచి కలెక్టరేట్ వరకు సెంట్రల్‌లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశారు. డివైడర్లకు రంగులు వేసారు. విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో చిక్కుగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించి కొత్తవి అమర్చారు. అలాగే రోడ్లపై గుంతలను పూడ్చారు. కేసీఆర్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆసిఫాబాద్‌లో జరిగే బహిరంగసభకు ఉమ్మడి జిల్లా నుంచి లక్ష మందిని తరలించాలని సూచించారు. పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఇక్కడి నుంచే ప్రారంభించడం మన అదృష్టమన్నారు. జిల్లాలోని 16 వేల గిరిజన కుటుంబాలకు 36 వేల ఎకరాలకు సంబంధించిన పోడు పట్టాలు అందిస్తారని చెప్పారు.సిఎం కెసిఆర్ సమీకృత కలెక్టరేట్‌తో పాటు పోలీస్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలను ప్రారంభిస్తారని, కుమ్రంభీం, మాజీ మంత్రి కోట్నాక్ భీం రావు విగ్రహాలను ఆవిష్కరిస్తారని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కేసీఆర్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ బోరడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. అదనపు కలెక్టర్ రాజేశం, ఎస్పీ సురేశ్‌కుమార్‌తో కలిసి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అగ్నిమాపకశాఖ, వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంబులెన్స్‌లు, వాహనాలను సిద్ధంగా ఉంచాలని, సంబంధిత శాఖల అధికారులు ప్రవేశ పాసులు తీసుకోవాలని సూచించారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. సీఎం కేసీఆర్ పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తారని, సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల నుంచి ఆరుగురి చొప్పున లబ్దిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ పర్యటనకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు డీఐజీ రమేశ్‌నాయుడు అన్నారు. జిల్లాకేంద్రం లోని సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఎస్పీ సురేశ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ఈ నెల 30న ముఖ్యమంత్రి కేసీఆర్ కలెక్టరేట్, జిల్లా పోలీస్ కార్యాలయం, బీఆర్ఎస్ భవనాలను ప్రారంభించనున్నారని తెలిపారు. ఇకపోతే కుమ్రం భీం ఆసిఫాబాద్ సమీకృత కలెక్టరేట్ భవనం సిద్ధమైంది. ఈనెల 30న జిల్లాలో పర్యటించనున్న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. 22 ఎకరాల సువిశాల స్థలంలో రెండంతస్థుల్లో భవనం నిర్మించగా, 37 శాఖల సేవలు ఇక్కడ అందునున్నాయి. రూ. 52.20 కోట్లతో కార్పొరేట్ ఆఫీస్‌ను తలపించేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యాలయ సముదాయాన్ని నిర్మించింది. కాగా, జిల్లాలో పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఇదే రోజు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టనుండగా, వీటితో పాటు ఎస్పీ కార్యాలయం, బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులకు అంకురార్పణ చేయనున్నారు.జిల్లా కేంద్రంలో సర్వాంగ సుందరంగా సమీకృత కలెక్టరేట్ భవనం ప్రారంభానికి సిద్ధమైంది. అన్ని ప్రభుత్వ శాఖల సేవలు ఒకే చోట అందించేలా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. అధునాత సౌకర్యాలు, సకల హంగులతో రూపుదిద్దుకున్న ఈ కార్యాలయం కార్పొరేట్ ఆఫీస్‌లా కనిపిస్తున్నది. ప్రతి శాఖకు ప్రత్యేక కార్యాలయం, సమావేశ మందిరాలు, భారీ చాంబర్లు, ప్రజల కోసం ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## బక్రీద్ పర్వదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం

**యాడికి, జూన్ 29(తీన్మార్ న్యూస్):**



యాడికి మండల పరిధి లోని రాయలచెరువు గ్రామం లీలావతి వృద్ధాశ్రమం నందు గురువారం బక్రీద్ పర్వదినమును పురస్కరించుకొని ఎలక్ట్రిషన్ అల్లా బకాష్ తన కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. త్యాగ నిరతికి చిహ్నమైన బక్రీద్ పర్వదినమును పురస్కరించుకొని ఈ కార్యక్రమము నిర్వహించినట్లు అల్లా బకాష్ తెలిపారు.

## డాక్టర్ వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా జాబితా విడుదల

**యాడికి, జూన్ 29(తీన్మార్ న్యూస్):**

యాడికి మండల లోని రైతు భరోసా కేంద్రాలలో 2022 ఖరీఫ్ సీజన్ నకు సంబంధించి డాక్టర్ వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా జాబితా విడుదల అయినట్లు గురువారం మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన ఈ జాబితాను రైతులు తమ తమ పరిధిలో ఉన్న సంబంధిత రైతు భరోసా కేంద్రంలో ఈ జాబితా వివరాలు తెలుసుకోగలరని మహబూబ్ బాషా సూచించారు. శుక్రవారం నుంచి జూలై 3 వ తేదీ వరకు సామాజిక తనిఖీ కొరకు రైతు భరోసా కేంద్రంలో ఈ జాబితా ఉంచనున్నట్లు, రైతులు ఏవైనా సమస్యలు ఉంటే జూలై 4వ తేదీ సాయంత్రం లోపు తమ అర్జీలను అందిస్తే ఉన్నతాధికారులకు సమాచారం పంపడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆయన కోరారు.

## భక్తిశ్రద్ధలతో ముస్తఫా ఖాదర్ వలి స్వామివారి గంధం



**యాడికి, జూన్ 29(తీన్మార్ న్యూస్):**

యాడికి మండల కేంద్రంలోని జామియా మసీదు వెనకాల ఉన్న ముస్తఫా ఖాదర్ వలీ స్వామి దర్గాలో గురువారం స్వామి వారి గంధం ను స్వామి వారి వంశకులు ఘనముగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం బక్రీద్ పండగను పురస్కరించుకొని అదే రోజు ముస్తఫా ఖాదర్ వలీ సామి గంధమును స్వామి వారిని సమర్పించడం జరుగుతుంది. గురువారం రాత్రి స్వామివారి గంధాన్ని వంశీకులు మొహమ్మద్. నబి రసూల్. ఇంటి నుండి స్వామి వారి గంధన్ని తలపై పెట్టుకుని భక్తి గీతాలు నడుమ ముస్తఫా ఖాదర్ వలీ సాని దర్గాలో చేరి స్వామి వారిని సమర్పించారు భక్తులు భారీ సంఖ్యలో చేరి స్వామి వారిని దర్శించుకొని భక్తిని చాటుకున్నారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ పర్వదినం





**యాడికి, జూన్ 29(తీన్మార్ న్యూస్):**

యాడికి మండలంలోని యాడికి. రాయలచెరువు. వేములపాడు తదితర గ్రామాలలో ముస్లిం సోదర సోదరీమణులు గురువారం ఈదుల్ ఆదా వాజిప్ బక్రీదు పర్వదినమును అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. గురువారం ఉదయానే ముస్లిం సోదరులు ఆయా గ్రామ మసీదు ఆవరణ యందు సమూహంగా ఏర్పడి అల్లాను స్తుతిస్తూ , కీర్తిస్తూ బక్రీదు పర్వదినం ప్రత్యేక ప్రార్థనల కోసం యాడికి లోని జామియా మసీదు వద్ద నుండి ముస్లిం సోదరులు అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ ఇలా హ ఇల్లల్లా అంటూ తక్బీర్ చదువుకుంటూ జామియా మసీదు నుండి వైయస్సార్ సర్కిల్ నుండి గుత్తి రోడ్డు మీదుగా కోన రోడ్డులో ఉన్న ఈద్గా మైదానం నకు తరలి వెళ్లారు. అక్కడ మత గురువు ఉమర్ రాజా ఈదుల్ ఆదా వాజిప్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సామూహిక ప్రార్థనలలో మత పెద్దలు ముస్లిం సోదరులను ఉద్దేశించి మాట్లాడుతూ బక్రీదు పర్వదిన విశిష్టత గురించి వివరించారు. బక్రీదు పర్వదినం త్యాగ నిరతికి చిహ్నమని, త్యాగముతోపాటు ఓర్పు, సహనము కలిగి ఉండాలని, ఎటువంటి పరిస్థితులలో కూడా సత్యం, ధర్మం, న్యాయమును విడవకూడదని ఈ పర్వదినము తెలుపుతుందని ముస్లిం సోదరులు కుర్బానీ ఇవ్వాలని తెలిపారు. ప్రతి ముస్లిం సోదరుడు అల్లా వచనాలను, ప్రవచనాలను గుర్తెరిగి ప్రవర్తించాలని వారు సూచించారు. మహమ్మద్ ప్రవక్త పాటించిన , అనుసరించిన విధానాలు సాధారణ జీవితంలో ప్రతి ముస్లిం సోదరుడు వీటిని అన్వయించుకోవాలని పలు అమూల్యమైన సందేశములను అందించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ పర్వదినం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ముస్లిం సోదరులు ఆలింగనం చేసుకొని ఈద్ ప్రాముఖ్యతను పెంపొందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, ఏఎస్ఐ వెంకటేష్ పోలీసులు పవన్ కుమార్ రెడ్డి, గంగ చంద్ర. పవన్. పర్యవేక్షించారు.

## శ్రీమహవిష్ణువు అవతారంలో సత్యదేవుడు





**అన్నవరం, జూన్ 29(తీన్మార్ న్యూస్):**

ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీవీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం రత్నగిరిపై ఆషాడమాసం తొలి ఏకాదశి సందర్భంగా గురువారం నాడు భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామున స్వామి, అమ్మవార్ల మూలవిరాట్లకు ఆలయ అర్చకులు,పండితులు 108 స్వర్ణ పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకున్న అధికారులు వ్రత టికెట్ లను తెల్లవారుజామున 4 గంటల నుంచి విక్రయించేలా చర్యలు తీసుకున్నారు. భక్తులు సత్యదేవుని వ్రతం ఆచరించి, దర్శనం చేసుకున్న అనంతరం ఆలయం లోంచి బయటకువచ్చేటప్పుడు దర్బారు మండపం లో సత్యదేవుడిని " శ్రీమహవిష్ణువు " అవతారంలో దర్శించుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. నేటి నుండి వచ్చేనెల 3వ తేదీ వరకు శ్రీ మహావిష్ణువు అలంకారంలో సత్యదేవుడు....లక్ష్మీదేవిగా సత్యవతి దేవి అమ్మవారులు దర్శనమీయనున్నారు. 1వ తేదీ న పుష్పలంకరణ, 2వ తేదీన గాజులుతో అలంకరణ, 3వ తేదీన శాఖంబరిదేవి అమ్మవారుగా పలు రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారు.



# పవన్ నిలకడ లేని మనిషి

- యువతను రెచ్చగొట్టే ప్రసంగాలు
- యువత జాగ్రత్తగా ఉండాలన్న అంబటి
- యువగళానికి గళం లేదని విమర్శలు
- కన్నా టిడిపిలో ఉంటాడో లేదో తేల్చుకోవాలి
- టిడిపి బస్సు యాత్ర..తుస్సు యాత్ర అన్న రాంబాబు

**పల్నాడు, జూన్ 29(తీన్మార్ న్యూస్):**

తన ఆవేశంతో ప్రజల్ని రెచ్చగొడుతున్నారని, ఆయన నిలకడ లేని వ్యక్తి అని మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. అలాంటి వ్యక్తికి యువత మద్దతు పలకవద్దని పిలుపు ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డిని అధికారం నుంచి దింపి మరెవరికో ఇవ్వాలని పవన్ అంటున్నారని విమర్శించారు. అంబటి రాంబాబు గురువారం మీడియాతో మాట్లాడుతూ పవన్ తీరును ఘాటుగగా విమర్శించారు. టీడీపీ బస్సు యాత్ర గురించి మాట్లాడుతూ.. అది తుస్సు యాత్ర అని కొట్టిపారేశారు. అక్కడ జనాలు లేరని, కనీసం టీడీపీ కార్యకర్తలు కూడా బస్సు యాత్రకు రాలేదని ఎద్దేవా చేశారు. కన్నా లక్ష్మీ నారాయణ విసిరిన సెల్ఫీ ఛాలెంజ్ ను కూడా ఎద్దేవా చేశారు. అసలు ఆయన టీడీపీలో ఉంటారో లేదో డౌట్ అని, అసలు ఛాలెంజ్ లు చేసే అర్హత అనేది ఆయనకు లేదని స్పష్టం చేశారు. సత్తెనపల్లికి టీడీపీ ఇన్‌ఛార్జి అయిన కన్నా లక్ష్మీ నారాయణకు తాను మూడు సవాళ్లు విసురుతున్నానని అన్నారు. వంగవీటి మోహన రంగారావుని హతమార్చింది ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ విషయం తెలిసి కూడా చెప్పకపోతే నీ రాజకీయ భవిష్యత్తు సున్నా అవుతుందని అన్నారు. నిన్ను చంపడానికి ప్రయత్నించింది ఎవరో కూడా చెప్పాలని సవాలు విసిరారు. చివరిదాకా చంద్రన్న వెంట ఉంటావా? లేక పారిపోతావా అని ప్రశ్నించారు. పైగా అసలు సత్తెనపల్లిలో చివరిదాకా ఉండి పోటీ చేస్తావా? లేక పారిపోతావా? అని నిలదీశారు. ముందు వీటికి సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. యువగళానికి గళమే లేదని, లోకేశ్ ఒక మాట చెప్పబోయి మరో మాట చెబుతున్నాడని అన్నారు. ఏపీలో మళ్లీమళ్లీ జగన్మోహన్ రెడ్డి సీఎం అవుతారని, ఆ విషయం అర్థమైపోయి ఊగిపోతూ మాట్లాడుతున్నారని అన్నారు. మంచి నాయకుడి మీద విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తాను ఓడిపోయిన సందర్భంలో చాలా బాధ పడ్డానని ఇప్పుడు చెబుతున్నారని, గతంలో తాను ఓటమిని లెక్కచేయబోనని అన్నారని గుర్తుచేశారు. ఈయన మాట మీద నిలబడే వ్యక్తి కాదని ఎద్దేవా చేశారు. పవన్ ని నమ్ముకొని రాజకీయాలు చేస్తే అందరూ నష్టపోతారని అన్నారు. పవన్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. వారాహి అంటే అమ్మ వారి పేరు. అమ్మవారి పేరు

పెట్టుకుని వాహనం పైకి ఎక్కి మాట్లాడటం సరికాదన్నారు. పవన్ చేసే ప్రతి పనికి ఒక కథ ఉంది. సినిమాలో పవన్ కథానాయకుడు. రాజకీయల్లో కంత్రీ నాయకుడు. పవన్ పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు. పవన్ రాజకీయాలకు అన్వరుడు. రాజకీయాల్లో చంద్రబాబుకు పవన్ డబ్బింగ్ చెబుతున్నారు. లోకేష్ యువగళానికి అసలు గళం లేదు. టీడీపీది బస్సు యాత్ర కాదు.. అది తుస్సు యాత్ర అంటూ విమర్శలు చేశారు. అంతకుముందు అంబటి రాంబాబు బక్రీద్ పండుగ సందర్భంగా ప్రార్థనల్లో పాల్గొన్నారు. మనోవాంఛ, స్వార్థం, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవతను వెదజల్లాలన్నదే బక్రీద్ పండుగలో ఆంతర్యమని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని పిడుగురాళ్ల మార్గంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. నమాజ్ అనంతరం ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసి, ఏడాదంతా కుటుంబాల్లో నూతన శోభ వెల్లివిరియాలని మంత్రి ఆకాంక్షించారు.

# తొలి ఏకాదశితో ఆలయాల్లో ప్రత్యేక పూజలు

- గోదావరి తీరంలో భక్తుల పుణ్యస్నానాలు
- బాసర, ధర్మపురిలో బారులు తీరిన భక్తులు

బాసర, జూన్ 29(తీన్మార్ న్యూస్):

తొలి ఏకాదశి పండగును ఘనంగా జరుపుకున్నారు. ఆషాడమాసంలో వచ్చే మొదటి పండుగ అని, దీనిని శయన ఏకాదశిగా అని కూడా పిలుస్తుంటారు. పలు చోట్ల ఆలయాలకు తెల్లవారుజాము నుంచే స్థానిక భక్తులు పోటేత్తారు. భక్తిశ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల తాకిడితో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. భక్తులకు ఎలాంటి అసౌకార్యలు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.హిందువుల తొలిపండుగ ఏకాదశిని పురస్కరించుకొని గురువారం భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బాసర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి జలాలను వెంట తీసుకెళ్లారు. గంగమ్మ తల్లికి భకుత్లు మొక్కులు చెల్లించారు. ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు పూజలు జరిపారు. పుష్కర ఘట్టాలు భక్తులతో కిటకిటలాడాయి. నిర్మల్ జిల్లా బాసర సరస్వతి అమ్మవారి ఆలయంలో గురువారం భక్తుల రద్దీ కొనసాగింది. తొలి ఏకాదశిని పురస్కరించుకొని ఉదయం నుండే భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటాలడింది. భక్తులు చిన్నారులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి నది గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ధర్మపురి లోనూ గోదావరిలో పుణ్యస్నానాలు చేఇన భక్తులు శ్రీలక్ష్మీనారసింహుడిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కేంద్రంతోపాటు ఆయా మండలాల్లోను ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. గద్వాల జిల్లా మల్దకల్ మండలం కేంద్రంలో వెలసిన స్వయంభూ శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని బిజెపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, తదితరులు, గద్వాల డీఎస్పీ రంగస్వామి స్వామి, తదితరులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేటిదొడ్డి మండలం పాగుంటా శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని అర్చకులు అందంగా ముస్తాబుచేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తొలి ఏకాదశి సందర్భంగా కేటిదొడ్డి మండలం పాగుంట శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో గద్వాల కోర్టు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ గంట కవితాదేవి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ చరిత్రను ఆలయ అర్చకులు ఆమెకు వివరించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఆమె వెంటా కేటిదొడ్డి ఎస్ఐ వెంకటేష్, కోర్టు సిబ్బంది ఉన్నారు.

# ఏకాదశి పూజల్లో పాల్గొన్న స్పీకర్

కామారెడ్డి, జూన్ 29(తీన్మార్ న్యూస్):



హిందూ సాంప్రదాయం ప్రకారం తొలి ఏకాదశి పవిత్రమైన రోజని రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం తొలి ఏకాదశి సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని శాంతినగర్‌లోని రుక్మిణి సమేత పాండురంగ విఠలేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అందరికి తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం అధ్యాత్మికంగా పూజలు చేస్తుంటే, ఇవి ఏదో రకంగా మనకు సహాయపడతాయన్నారు. ఇటీవల మహారాష్ట్ర పర్యటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పండరీపూర్ విఠలేశ్వర స్వామిని దర్శించుకున్నారన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలోని 32 ఆలయాల అర్చకులకు కొత్తగా దూప దీప నైవేద్యం కింద వేతనం మంజూరైందన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి అర్చకులకు నెలకు రూ. 10 వేలు అందుతాయన్నారు. అర్చకులు పేదవారని, ఈ వేతనం వారి కుటుంబానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, అంజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, ఎర్వల కృష్ణారెడ్డి, ప్రజా ప్రతినిధులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మరోమారు ఆత్మహత్యకు యత్నించిన శేజల్

- అపస్మారక స్థితిలో హైదరాబాద్‌లో గుర్తింపు
- ఆస్పత్రికి తరలించిన పోలీసులు
- ఎమ్మెల్యే తీరుపై రాసిన సూసైడ్ నోట్ స్వాధీనం

హైదరాబాద్, జూన్ 29(తీన్మార్ న్యూస్):

బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై లైంగిక ఆరోపణలు చేస్తున్న ఆరిజిన్ డెయిరీ సీఈవో శేజల్ మరోసారి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. హైదరాబాద్ పెద్దమ్మ గుడి వద్ద రోడ్డుపై శేజల్ అపస్మారక స్థితిలో పడివున్నారు. ఆమె బ్యాగులో నిద్రమాత్రలు, సూసైడ్ నోట్‌ను పోలీసులు గుర్తించారు. మధ్యాహ్నం 1.30 గంటలకు పెద్దమ్మ గుడి వద్ద శేజల్‌ను ఆదినారాయణ అనే వ్యక్తి వదిలి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. కాగా చికిత్స కోసం ఆమెను ఆస్పత్రికి తరలించారు. అత్యవసర చికిత్స అందిస్తున్నారు. తెలంగాణ సర్కారు తనకు న్యాయం చేస్తుందన్న నమ్మకం లేదని శేజల్ సూసైడ్ లెటర్‌లో పేర్కొన్నారు. మాదాపూర్ వద్ద రోడ్డుపై శేజల్ నిద్రమాత్రలు మింగిననట్లు పోలీసులు తెలిపారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకున్నానని ఆమె పేర్కొన్నారు. ఢిల్లీలోనూ కొన్నిరోజుల క్రితం శేజల్ ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించిన విషయం తెలిసిందే. సూసైడ్ నోట్‌లో శేజల్ సంచలన విషయాలను ప్రస్తావించింది. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తనను లైంగికంగా వేధించాడని శేజల్ ఆరోపిస్తున్నారు. 6 నెలల నుంచి న్యాయం కోసం పోరాటుతున్నట్లు సూసైడ్ నోట్‌లో శేజల్ పేర్కొన్నారు. ప్రభుత్వ పెద్దలు న్యాయం చేస్తామని మాట తప్పారని ఆమె ఆరోపించారు. ఢిల్లీలో కేసీఆర్ ఇంటి ముందు నిరసన తెలుపుతున్నప్పుడు మంత్రి కేటీఆర్ కలిశారు. దుర్గం చిన్నయ్యపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేటీఆర్‌తో పాటు పార్టీ పెద్దలు కూడా ఉన్నారు. దుర్గం చిన్నయపై కచ్చితంగా యాక్షన్ తీసుకుంటామని హామీ ఇచ్చారు. నన్ను హైదరాబాద్ వెళ్ళిపోమని చెప్పారు. వారం రోజులకి సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. కానీ మొన్న కేటీఆర్ చేసిన వాఖ్యలు నన్ను నమ్మకద్రోహం చేసినట్టు అనిపించింది. నామీద లైంగిక దాడి జరగలేదు అని చెప్పాడు. నన్ను చంపడానికి దుర్గం చిన్నయ్య ప్రయత్నిస్తున్నాడు. నన్ను ఎప్పుడు చంపుతారో తెలియదు. పెద్దమ్మ తల్లి నన్ను కాపాడు అని శేజల్ రాసింది.

# అమ్మవారి సేవలో ప్రముఖులు







తిరుచానూరు, జూన్ 29(తీన్మార్ న్యూస్):

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని గురువారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యాం సుందర్, రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషా శ్రీ చరణ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వేర్వేరు సమయాల్లో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వీరికి ఆలయం వద్ద ఏవీఎస్ఓ శైలేంద్ర బాబు, సూపరింటెండెంట్ శేషగిరి, ఆగమ సలహాదారు శ్రీనివాస్చార్యులు, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, అశోక్, విఐ రామ్మోహన్,టీడీపీ నాయకులు శ్రీధర్ వర్మ, దంపూరు భాస్కర్ యాదవ్ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వీరికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.







బి జాషువా డానియల్ జెట్టి ప్రభుదాసు సోలోమోను వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు బి జాన్ విల్సన్ పాల్ , బెనిడిట్ తదితర క్రైస్తవ నాయకులు క్రైస్తవ సోదరి సోదరులు, బీఎస్పీ కర్నూలు నియోజవర్గం ఇన్‌చార్జీ గాడి అరుణ్ కుమార్, ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, మాజీ ఎమ్మెల్యే , ఎస్వీ మోహన్ రెడ్డి, ఇతర పార్టీల నాయకులు, నాయకులు పాల్గొనడం జరిగినది.

- కర్నూలు, తీన్మార్ న్యూస్

# రానున్న ఎన్నికలు లక్ష్యంగా మోడీ వ్యూహాలు

- పార్టీని విజయతీరాలకు చేర్చేలా కీలక నిర్ణయాలు
- ఆయా రాష్ట్రాల్లో గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు
- అర్ధరాత్రి నడ్డా, అమిత్ షాలతో అంతరింగిక చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 29(తీన్మార్ న్యూస్):


రానున్న లోక్‌సభ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీని సమరోత్సాహంతో ముందుకు నడిపేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సన్నాహాలు చేస్తున్నారు. ఆయన ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలతో బుధవారం రాత్రి చర్చలు జరిపారు. కేంద్ర మంత్రివర్గంలోనూ, పార్టీ సంస్థాగత విభాగాల్లోనూ మార్పులు, చేర్పులు జరగబోతున్నాయనే ఊహాగానాల నడుమ ఈ చర్చలు జరిగాయి. ఈ ఏడాది చివరిలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ తదితర రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. అదే విధంగా 2024లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయి. ఈ అన్ని ఎన్నికల్లో పార్టీ సర్వసన్నద్ధంగా, సమరోత్సాహంతో దూసుకెళ్లాలనే లక్ష్యంతో ప్రభుత్వంలోనూ, జాతీయ, రాష్ట్ర స్థాయుల్లోనూ మార్పులు జరగబోతున్నాయని కొన్ని రోజుల నుంచి ఊహాగానాలు ప్రచారమవు తున్నాయి. మోదీ అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని, తిరిగి వచ్చిన వెంటనే పార్టీ పట్ల దృష్టి సారించారు. మోదీ మంగళవారం మధ్య ప్రదేశ్‌లోని భోపాల్‌లో వందే భారత్ రైళ్లను ప్రారంభించిన అనంతరం బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఉమ్మడి పౌర స్మృతి అవసరం చాలా ఉందని నొక్కి చెప్పారు. బీజేపీ ఎన్నికల ప్రణాళికలో దీని గురించి ప్రస్తావించిన సంగతి తెలిసిందే. 2024 లోక్‌సభ ఎన్నికలతో పాటు రాబోయే పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా బీజేపీ ప్రణాళికను సిద్ధం చేసింది. మైక్రో మేనేజ్‌మెంట్ కోసం మెగా ప్లాన్ సిద్ధం చేసింది. పార్టీ పని తీరును సరళీకృతం చేయడానికి బీజేపీ మొదటిసారిగా దేశాన్ని మూడు విభాగాలుగా విభజించింది. ఇందుకోసం బీజేపీ ఉత్తర ప్రాంతం, దక్షిణ ప్రాంతం, తూర్పు ప్రాంతాన్ని నిర్ణయించింది. జులై 6, 7, 8 తేదీల్లో దేశంలోని వివిధ ప్రాంతాల్లో పార్టీ నేతలతో బీజేపీ అధ్యక్షుడు జేపి నడ్డా సమావేశం కాబోతున్నారు. ఈక్రమంలోనే జులై 6వ తేదీన ఈస్ట్ రీజియన్, 7న నార్త్ రీజియన్, 8న సౌత్ రీజియన్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మండల, రాష్ట్ర ఇంఛార్జీలతోపాటు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, స్థానిక మంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే, జాతీయ కార్యవర్గ సభ్యులు హాజరవుతారని బీజేపీ నాయకులు చెబుతున్నారు. జులై 6వ తేదీన గౌహతిలో ఈస్ట్ రీజియన్ సమావేశం జరగనుంది. ఇందులో బిహార్, జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, అస్సోం, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, మేఘాలయ, త్రిపుర రాష్ట్రాల నుంచి పార్టీతో సంబంధం ఉన్న వ్యక్తులు సమావేశంలో పాల్గొంటారు. జులై 7వ తేదీన ఢిల్లీలో ఉత్తర ప్రాంత సమావేశం జరగనుంది. ఇందులో జమ్మూ-కశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, చండీగఢ్, రాజస్థాన్, గుజరాత్, డామన్ దయ్యూ-దాదర్ నగర్ హవేలీ, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఢిల్లీ, హర్యానాకు చెందిన బీజేపీ నేతలు పాల్గొంటారు. జులై 8వ తేదీన హైదరాబాద్‌లో సౌత్ రీజియన్ సమావేశం జరగనుంది. ఇందులో కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ముంబై, గోవా, అండమాన్ నికోబార్, లక్షద్వీప్ పార్టీల అధికారులతో చర్చలు జరుపుతారు. ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో బీజేపీ భేటీలో 2023 చివరలో జరగనున్న మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలపై చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, బీజేపీ ఆర్గనైజేషన్ లీడర్ బీఎల్ సంతోష్ పాల్గొన్నారు. అయితే సంస్థలో పునర్వ్యవస్థీకరణకు సంబంధించి మేధోమథనం తర్వాత ప్రధాని మోదీతో ఈ సమావేశం జరిగిందని, ఇలాంటి పరిస్థితిలో పార్టీలో చాలా మార్పులు జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది జనవరి నాటికి తెలంగాణ, మిజోరం, ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీల గడువు ముగియనుంది. ఈ ఏడాది చివరి నాటికి ఈ ఐదు రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే బీజేపీ నేతలు.. ఎక్కువగా ఈ ఐదు రాష్ట్రాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా తరచుగా పర్యటనలు చేస్తున్నారు. ముఖ్యంగా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నెలలో రెండుసార్లు ఆయా రాష్ట్రాలకు వెళ్లి వస్తున్నారు.

## ఎన్నికల్లో గెలుపు కోసం అధికార పార్టీల వ్యూహం

హైదరాబాద్, జూన్ 29(తీన్మార్ న్యూస్):

తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు ఎన్నికల సందడే కనిపిస్తోంది. రాజకీయంగా హడావిడి మొదలయ్యింది. మరోమారు అధికారంకోసం అధికారంలో ఉన్న కెసిఆర్, జగన్‌లు పావులు కదుపుతున్నారు. ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. పేదలకు వరాలు ప్రకటిస్తున్నారు.ఈ క్రమంలో ఎవరు ఎవరితో ఉంటారన్నది ఎన్నికలు దగ్గర పడే వేళ..రాజకీయ ముఖచిత్రం.. స్పష్టం అవుతోంది. ఎపిలో వైసిపి ఒంటరి పోరుకు దిగడం దాదాపు ఖాయం కానున్నది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిస పోటీచేయడం కూడా స్పష్టంగా కనిపిస్తోంది. బిజెపి కలవాల్సి వస్తే లెఫ్ట్, ముస్లిం మైనార్టీలు మద్దతు ఇవ్వక పోవచ్చు..కనుక ఇప్పుడా జోలికి వెళ్లడం లేదు. సిఎం జగన్ మాత్రం సవాళ్లు విసరుతూ, ఆరోపణలు గుప్పిస్తే..పథకాల పేరుతో బటన్ నొక్కుతూ..ఓటు బ్యాంకును పదిలం చేసుకుంటున్నారు. ఇవే తనకు రక్ష అని నమ్ముతున్నారు. జగనన్న పేరుతో అనేక పథకాలు అమలవుతున్నాయి. అవన్నీకూడా డబ్బులను నేరుగా కాతాల్లో వేసేవే. తెలంగాణలో బిఆర్ఎస్ కూడా ఒంటరి పోరు చేయనుంద. కాంగ్రెస్ ప్రధాన పోటీదారుగా ఉండనుంది. బిజెపి కూడా పోటీకి సై అంటోంది. ఎవరు ఎవరికి దగ్గరగా జరుగుతున్నారో .. తెలుస్తూనే ఉంది. ఈ క్రమంలో తెలంగాణలో ఎవరు ఎవరి వైపు ఉన్నారో చెప్పడం కష్టం..త్వరలోనే మరింత స్పష్టత రానుంది. ఇక ప్రతిపక్షం కాంగ్రెస్ భాజపా-భారస ఒకటేనని ఆరోపిస్తోంది. కేసీఆర్ దేశ్ కీ నేతా గా ప్రాజెక్ట్ చేసుకోవడం.. భారసా ఆవిర్భావం... ఇవన్నీ మోదీని ఢీకొట్టడానికే అన్నట్లుగా జరిగాయి. బీజేపీ ఈడీని దింపితే.. ఈయన సీఐడీని దింపారు. పరస్పర కేసులతో ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కవిత అరెస్ట్ అయ్యేవరకూ పరిస్థితి వెళ్లిపోయింది. ఆ తర్వాత కేసీఆర్ సడన్ గా సైలంట్ అయ్యారు. కవితను కాపాడుకోవడానికే తగ్గారన్న అన్న అనుమానాలు వచ్చాయి. జాతీయ పార్టీగా కేవలం

మహారాష్ట్రలో మాత్రమే కేసీఆర్ ప్రచారం ప్రారంభించారు. మహారాష్ట్రకు రావడంపై శివసేన తమ అధికారిక పత్రిక సామ్నాలో వ్యాఖ్యలు చేసింది. బీఆర్ఎస్‌ను బిజెపికి బీ టీమ్‌గా పార్టీతో పోల్చింది. బీజేపీయేత పార్టీల ఓట్లను చీల్చడానికి బీజేపీ ఎంఐఎంను వాడుకునేదని.. ఆ పార్టీ సంగతి అన్ని రాష్ట్రాల్లో తెలిసి పోవడంతో ఇప్పుడు కొత్తగా కేసీఆర్‌ను తీసుకొచ్చారని సామ్నాలో రాసుకొచ్చారు. అంతే కాదు. శివసేన నేత సంజయ్ రౌత్ కేసీఆర్‌ను బీజేపీకి బి టీమ్ అని ఆరోపించారు. ఎన్సీపీ అధినేత శరద్ పవార్ కూడా అదే మాట అన్నారు. న్నికలకు ముందు ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు కోసం కేసీఆర్ అందరు నేతలను కలిశారు. కానీ కొన్ని రోజుల కిందట పట్నాలో ప్రతిపక్ష పార్టీల సమావేశం జరిగితే కేసీఆర్‌కు ఆహ్వానం లేదు. పొరుగున ఉన్న కర్ణాటకలో భాజపాయేతర ప్రభుత్వం ఏర్పాటయ్యి.. ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య ప్రమాణం చేస్తే.. అన్ని చాలా రాజకీయపక్షాలు హాజరయ్యాయి కానీ కేసీఆర్‌ను పిలవలేదు. ఎన్నికలకు ముందు జేడీఎస్ నేత కుమారస్వామి కేసీఆర్‌తో కలిసినా.. కర్ణాటక ఎన్నికల సమయానికి దూరమయ్యారు. అరవింద్ కేజ్రీవాల్‌తో మంచి సంబంధాలే ఉన్నా.. ఢిల్లీ ప్రభుత్వ అధికారాలను కట్టడి చేయడం కోసం కేంద్రం తీసుకొచ్చిన ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా కేసీఆర్ మాట్లాడలేదు. పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై రాజకీయ పార్టీలన్నీ స్పందించినా.. కేసీఆర్ మాత్రం వ్యతిరేకించలేదు. ఇక ఈ మధ్య కాలంలో ఆయన బహిరంగ సభల్లో బీజేపీ కంటే.. కాంగ్రెస్‌ను ఎక్కువుగా టార్గెట్ చేశారు. కేటీఆర్ వెళ్లిఇటీవల కేంద్ర మంత్రులను కలవడాన్ని రాజకీయ కోణంలో చూస్తున్నారు. ఈ కారణాల దృష్ట్యా బిఆర్ఎస్, బిజెపితో లోపాయకారి అవగాహనకు వచ్చిందని ఇతర పక్షాలు ఆరోపిస్తున్నాయి. దేశంలోని సమస్యలన్నింటికీ కాంగ్రెస్సే కారణం అని... అలాంటి కాంగ్రెస్ భాగస్వామ్యం వహించే.. నేతృత్వం వహించే ప్రతిపక్షాల కూటమిలో తామెందుకు ఉంటామని బీఆరెఎస్ నేతలు చెబుతున్నారు. కాంగ్రెస్-బీజేపీయేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నదే తమ లక్ష్యమని అందుకోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంటామని.. కేటీఆర్ ప్రకటించారు. ఇదిలా ఉంటే.. బీజేపీ ఇంకో రకంగా స్పందిస్తోంది. మోదీని గద్దె దింపాలన్నదే కేసీఆర్.. కాంగ్రెస్ లక్ష్యమని.. ఆ రకంగా ఆ రెండు పార్టీలు ఒకటేనని చెబుతోంది. కర్ణాటక ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేసి ఉంటే.. ఓట్లు చీలి బీజేపీకి లాభం చేకూరేదని.. అలా జరగకూడదనే పోటీకి దిగలేదని వారు ఆరోపిస్తున్నారు. కర్ణాటక ఎన్నికల్లో కేసీఆర్ కాంగ్రెస్‌కు ఆర్థిక సాయం కూడా చేశారని ఆరోపిస్తున్నారు. ఇదిలావుంటే కొత్తగా వచ్చిన బిఎస్పీ నేత ప్రవీణ్‌కుమార్, కొత్తగా పుట్టిన వైఎస్సార్ తెలంగాణ పార్టీలు ఎవరి టీమో అర్థం కాని పరిస్థితి ఉంది. షర్మిళను బీజేపీయే తీసుకొచ్చిందని చాలా ప్రచారం జరిగింది. ఇప్పుడేమో ఆమె కాంగ్రెస్‌తో కలిసి నడిచేందుకు రెడీ అవుతోందన్న వార్తలు వస్తున్నాయి. ఇక కాంగ్రెస్ తో హోరాహోరీకి కేసీఆర్ సిద్ధం అయ్యారని, బిజెపికి సీన్ లేదని ఆయన వ్యూహం చూస్తుంటేనే అర్థం అవుతోంది.






# పుష్ప-2 యాక్షన్ సన్నివేశాలు అదుర్స్

### విశాఖ పోర్టులో తెరకెక్కిన విషయాలపై చర్చ

పుష్ప చిత్రంలో అల్లు అర్జున్ మేనిరిజం, యాటిట్యూడ్, డైలాగ్ డెలివరీ అంతే ఆకర్షణగా నిలిచాయి. ఇప్పుడు ఆ సీన్‌కు మించి ఆకట్టుకునే సన్నివేశాలు 'పుష్ప-2' కోసం తెరకెక్కిస్తున్నారు దర్శకుడు సుకుమార్. ఇటీవల వైజాగ్‌లో తెరకెక్కించిన సన్నివేశాల గురించి ఆసక్తికర విషయాలు బయటికొచ్చాయి. ఇటీవల వైజాగ్ పోర్ట్‌లో జరిగిన షూటింగ్‌లో అల్లు అర్జున్‌పై భారీ యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కించారు. దీని కోసం జర్మనీ నుంచి 50 మంది స్టంట్ ఆర్టిస్ట్‌లను దింపారు. ప్రతినాయకుడి బృందం పుష్పరాజ్‌పై తిరగబడే సన్నివేశాలను భారీగా రూపొందించారు. పోర్ట్‌లో భారీ క్రేన్ సాయంతో వంద అడుగులు ఎత్తులో తల కిందులుగా అల్లు అర్జున్‌ని వేలాడదీసే సన్నివేశాన్ని చిత్రీకరించారు. జర్మనీ నుంచి వచ్చిన 50 మంది ఫైటర్స్ ఈ సన్నివేశంలో పాల్గొన్నారు. ఇక్కడో మరో ఆసక్తికర విషయం ఉంది. వంద అడుగుల ఎత్తులో తలకిందులుగా వేలాడదీసిన పుష్పరాజ్ అక్కడ కూడా తన మేనరిజాన్ని వదల్లేదు. అంత ఎత్తులో కూడా 'ఈ కాలు నాదే.. ఈ కాలు నాదే.. నా కాలు మీద నా కాలు ఏసుకుంటిని' అన్నట్లు గాల్లో కూడా కాలు మీద కాలు వేసుకుని వేలాడుతున్నాడు. చిత్ర బృందం అంతా ఇప్పుడు ఈ సన్నివేశం గురించే ఎక్కువ చర్చించుకుంటున్నారు. ఒక కాలు మడిచి ఉండగా మరో కాలికి తాడు కట్టి వేలాడదీయడం అంటే ఆషామాషీ విషయం కాదు. బన్నీ ఇలాంటి రిస్క్ షాట్‌లకు కూడా వెనకాడకుండా, డూప్ లేకుండా చేశాడని చిత్ర బృందం చెబుతోంది. సినిమా ఈ సీన్ సూపర్‌గా పేలుతుందని చెబుతున్నారు. పుష్ప చిత్రంలో మరో ఫేమస్ డైలాగ్ 'పార్టీ లేదా పుష్ప'? ఇది ఎంతగా వైరల్ అయిందో తెలిసిందే. పుష్ప రాజ్ పార్టీ ఇచ్చే సమయం వచ్చింది. ఇప్పుడు ఆ సన్నివేశాలనే తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో ప్లాన్ చేశారు. నాలుగు రోజుల క్రితం ప్రగతి రీసార్ట్‌లో పార్టీ అట్మాస్పియర్ క్రియేట్ అయ్యేలా ఓ పెద్ద సెట్ వేశారు. అక్కడ పుష్పరాజ్ పార్టీ ఇచ్చే సన్నివేశాలను తెరకెక్కించాలని దర్శకుడు ప్లాన్ చేశారు. అదే రోజు గాలులతో కూడా భారీ వర్షం రావడంతో పార్టీ సెట్ మొత్తం ధ్వంసం అయింది. దాంతో ఆ రోజు షూటింగ్ క్యాన్సిల్ అయింది. ప్రస్తుతం నైట్‌లైట్‌లో ఆ సన్నివేశాలు తెరకెక్కించే పనిలో 'పుష్ప-2' బృందం ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తానికి పార్ట్ వన్ బ్లాక బస్టర్‌తో 'పుష్ప-2'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. దాంతో అంతకుమించి 'పుష్ప-2' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు సుకుమార్. రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీమేకర్స్ సంస్థ నిర్మిస్తోంది.

# బ్రో.. మూవీలో పవన్ లుక్స్ అదుర్స్ !

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఆయన మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ మల్టీస్టారర్‌గా నటిస్తున్న కొత్త సినిమా బ్రో. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ మాటలు అందించారు. ఇప్పటికే ఈ సినిమాపై అభిమానుల్లో విపరీతమైన అంచనాలు ఉన్నాయి. రిలీజైన పోస్టర్స్ కూడా తెగ ఆకట్టుకుంటున్నాయి. మూవీ టీమ్ కూడా సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడడం వల్ల గ్యాప్ లేకుండా వరుస సర్ప్రైజ్ లు ఇస్తోంది. మెగా హీరోల స్టైలిష్ పోస్టర్స్‌ను రిలీజ్ చేస్తూ అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఈ క్రమంలోనే తాజాగా సినిమా టీజర్ రిలీజ్ ముహూర్తం కూడా ఖరారు చేసింది. ఇప్పటికే పవన్ - సాయి కలిసి ఉన్న మాస్ పోస్టర్ ను రిలీజ్ చేసింది. ఈ క్రమంలోనే సాయి తేజ్ కు సంబంధించి ఓ అల్ట్రా స్టైలిష్ పోస్టర్ ను రిలీజ్ చేసింది. ఇందులో సాయి బిస్కెట్ కలర్ సూట్ లో కంటికి కళ్ళజోడు భుజానికి బ్యాగ్ తగిలించుకొని స్టైలిష్ గా నడుస్తూ కనిపించారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ పోస్టర్ ను కూడా విడుదల చేసింది. ఇందులో పవన్ టాప్ టు బాటమ్ బ్లాక్ కలర్ డ్రెస్ లో తన మార్క్ లుక్ లో సూపర్ స్టైల్ గా కనిపించారు. మెడలో ఓ చైన్ కళ్ళకి కల్లోజోడు ధరించి అదిరిపోయారు. ఇది చూసిన అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పోస్టర్ ను ఫుల్ ట్రెండ్ చేస్తూ పండగ చేసుకుంటున్నారు. టీజర్ కోసం వెయిటింగ్ అంటూ తెగ కామెంట్లు చేస్తున్నారు.

ఇక ఈ సినిమా ఒరిజినల్ వెర్షన్.. డైరెక్టర్ కమ్ యాక్టర్ సముద్రఖని స్వీయ దర్శకత్వంలో తెరకెక్కింది. తమిళంలో సూపర్ హిట్ గా నిలిచిన ఈ చిత్రంలో సముద్రఖని నటించిన పాత్రలోనే పవన్ మోడర్న్ గాడ్ గా నటించారు. తంబి రామయ్య అనే మరో కీలక పాత్రలో భక్తుడిగా సాయి ధరమ్ తేజ్ కనిపించారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ జీ స్టూడియోస్ సంయుక్తంగా కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాలో కేతిక శర్మ,ప్రియా ప్రకాష్ వారియర్, తనికెళ్ళ భరణి, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మాస్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని జులై 27న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.

# పేలవంగా స్పై చిత్ర సన్నివేశాలు

### కథాకథనంలో లోపించిన బలం

గత ఏడాది 'కార్తికేయ-2'తో పాన్ ఇండియా స్థాయిలో పెద్ద హిట్ కొట్టి తన రేంజ్ పెంచుకున్న యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ ఇప్పుడు అతను 'స్పై' అవతారం ఎత్తాడు. ట్రైలర్ చూస్తే ఇది కూడా పాన్ ఇండియా అప్పీల్ ఉన్న సినిమా లాగే కనిపించింది. మంచి అంచనాలతో గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'స్పై' అంచనాలను మించి నిరాశను కలిగించింది. జై (నిఖిల్ సిద్దార్థ్) 'రా' కోసం పని చేసే సీక్రెట్ ఏజెంట్. ఖాదిర్ (నితిన్ మెహతా) అనే ఒక ప్రమాదకర అంతర్జాతీయ క్రిమినల్ ను అంతమొందించే మిషన్లో భాగంగా జై తన అన్న సుభాష్ (ఆర్యన్ రాజేష్) ప్రాణాలు కోల్పోతాడు. సుభాష్ చేతుల్లో చనిపోయాడనుకున్న ఖాదిర్.. మళ్లీ బతికి కనిపించడమే కాక ఇండియా మీద ఒక ఎటాక్ కూడా చేయబోతున్నట్లు మెసేజ్ ఇవ్వడంతో అతడి ఆచూకీ కనిపెట్టే మిషన్ ను 'రా' చీఫ్ జైకి అప్పగిస్తాడు. జై ఈ పనిలో ఉండగానే.. సుభాష్ చంద్రబోస్ కు సంబంధించిన ఒక ముఖ్యమైన ఫైల్ 'రా' నుంచి మిస్ అవుతుంది. ఇండియా మీద జరగబోయే దాడిలో అదే కీలకం అని తెలియడంతో దీన్ని కనిపెట్టే బాధ్యత కూడా జై మీదే పడుతుంది. మరి చనిపోయాడనుకున్న ఖాదిర్.. మళ్లీ ఎలా బతికి వచ్చాడు? మిస్ అయిన ఫైల్ సంగతేంటి? ఖాదిర్‌ను కనిపెట్టి తన అన్న మరణానికి జై ప్రతీకారం తీర్చుకున్నాడా అన్నదే సినిమా కథ. 'స్పై'లో చనిపోయాడనుకున్న విలన్ మళ్లీ ఎలా బతికి వచ్చాడో కనిపెట్టేందుకు వెళ్లిన హీరో.. ఆ మర్మమేంటో తెలుసు కుంటాడు. ఆ తర్వాత అతను ఆ విలన్ తో కలిసి కార్లో ప్రయాణిస్తూ పెట్రోలు బంకులోకి వెళ్లిన వీడియో ఒకటి లీక్ అవుతుంది. అందులో విలన్ మీద చెయ్యి వేసి నవ్వుతూ మాట్లాడుతూ కనిపిస్తాడు హీరో. ఈ వీడియో ఇలా లీక్ కావడం ఆలస్యం.. 'రా' చీఫ్ అది చూసి హీరో కాంప్రమైజ్ అయిపోయాడని క్షణాల్లో తేల్చేస్తాడు. వెంటనే హీరోను 'రోగ్ ఏజెంట్' అని డిక్లేర్ చేసి అతణ్ని పట్టుకోవాలని.. లేదంటే చంపేయాలని ఆర్డర్స్ ఇస్తాడు. అన్నేళ్లు సిన్సియర్‌గా పని చేస్తున్న ఏజెంట్.. కేవలం విలన్‌తో నవ్వుతూ మాట్లాడినంత మాత్రాన అతను ద్రోహిగా మారిపోయాడని 'రా' చీఫ్ నిర్ణయించుకోవడం... అతణ్ని చంపేయమని ఆర్డర్స్ ఇవ్వడం...హీరో ఫోన్ చేసి కీలకమైన సమాచారం ఇస్తున్నా పట్టించుకోకుండా అతణ్ని అపార్థం చేసుకోవడం కృతకంగా ఉంది. 'రా' అనగానే అత్యున్నత స్థాయిలో ఊహించుకుంటాం. దాన్ని నడిపించే వ్యక్తి పాత్రను ఇంత సిల్లీగా డిజైన్ చేసి.. సన్నివేశాలను ఇంత వేగ్ గా నడిపించడంతో .. స్పై థ్రిల్లర్ మూవీ సీరియస్‌నెస్‌ను కోల్పోయింది. స్పై'లో ప్రధానంగా ఆ థ్రిల్ మిస్సయింది. కథను అనుకున్నంత ఆసక్తికరంగా తెరపై ప్రెజెంట్ చేయడంలో 'స్పై' టీం ఫెయిలైంది. చాలా వరకు సాదాసీదా సన్నివేశాలతోనే సాగిపోతుంది. హీరో హీరోయిన్ల రొమాంటిక్ ట్రాక్ అయితే మరీ పేలవంగా తీర్చిదిద్దారు. ఎప్పుడో 1945లోనే చనిపోయినట్లుగా భావించే బోస్ తో ఇప్పటి కథకు ఎలా కనెక్ట్ చేస్తారు.. దీన్ని ఎలా రక్తి కట్టిస్తారనే క్యూరియాసిటీ అందరిలోనూ కలిగింది. నిజానికి కథ వరకు చూసుకుంటే ఆ పాయింట్ ను బాగానే డీల్ చేశారు. బోస్ చుట్టూ ఒక అరగంట కథనాన్ని ఆసక్తికరంగానే నడిపించారు. చరిత్రలో సామాన్య జనాలకు తెలియని కొత్త విషయాలను సినిమాలో చర్చించిన విధానం బాగానే అనిపిస్తుంది. కానీ విలన్ సహా సినిమాలోని ముఖ్య పాత్రలను సరిగా తీర్చిదిద్దకపోవడం.. హీరో చేపట్టిన మిషన్లో ఇంటెన్సిటీ లేకపోవడం నిరాశ పరుస్తుంది. విలన్ ఎంత ప్రమాదకరం అనే విషయాన్నే సరిగా చూపించలేకపోయారు. బోర్ కొట్టించే సన్నివేశాల వల్ల 'స్పై' ఒక సాధారణ సినిమాగా తయారైంది. జై పాత్రను పండించడానికి నిఖిల్ సిద్దార్థ్ సిన్సియర్ ఎఫర్ట్ పెట్టాడు. స్పై పాత్రకు అతను సూటయ్యాడు కానీ మిగతా క్యారెక్టర్లు.. తన పాత్రను కాంప్లిమెంట్ చేయలేకపోయాయి.




PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM